జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 4 సంచిక 299 | హైదరాబాద్, ఆగష్టు 19 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00




# రాష్ట్రంలో వేడెక్కిన రాజకీయాలు..!

హైదరాబాద్, ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణలో గతంలో ఎన్నడూ లేనంతగా రాజకీయాలు వేడెక్కాయి.. అన్ని పొలిటికల్ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. తెలంగాణలో ఇప్పుడప్పుడే ఎన్నికలు లేనప్పటికీ.. ఇప్పటి నుంచే కదనరంగంలోకి దూసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి అన్ని పార్టీలు.. ఎన్నికలకు ఇంకా రెండున్నర ఏళు ఉండగానే అన్ని పార్టీల నేతలు క్షేత్రస్థాయిలో జనంతో ఏకమయ్యేం దుకు కసరత్తు మొదలుపెట్టారు. పార్టీ నాయకత్వాన్ని అప్రమత్తం చేసి.. కార్యాచరణ ఎంపిక చేసుకుంటున్నాయి. ఎవరికి వారు.. తెలంగాణలో పాదయాత్రలకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే బీజేపీ షెడ్యూల్ సిద్ధంచేసుకుంది. ఇక షర్మిల కూడా అదే బాటలో నడుస్తుంది. పీసీసీ కొత్త చీఫ్ రేవంత్ రెడ్డి కూడా.. ముందస్తుగా బహిరంగ సభలు, ఆ తర్వాత తన నడకను మొదలుపెట్టాలని డిసైడ్ అయ్యారు. ఇప్పుడు ప్రధాన పార్టీలు అన్నీ? పాదయాత్రకు దారులు వేసుకుంటున్నారు.భారతీయ జనతా పార్టీ బండి సంజయ్ కుమార్ పాదయాత్ర రోజే కాంగ్రెస్ పార్టీ దళిత గిరిజన దండోరా సభ నిర్వహించేందుకు రెడీ అవుతోంది. అదీ కూడా సీఎం కేసీఆర్ ఇలాకాలో పెట్టాలని ఫ్లాన్ చేస్తోంది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతున్న దళిత బందు పథకానికి కౌంటర్‌గా ఇంద్రవెల్లిలో దళిత, గిరిజన ఆత్మగౌరవ దండోరా పేరుతో సమర శంఖం ఊరించారు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. ఇంద్రవెల్లి సభ సక్సెస్‌తో రెట్టింపు ఉత్సాహంతో రాష్ట్ర వ్యాప్తంగా సభలు నిర్వహిస్తున్నారు. దళిత గిరిజన దండోరా రెండో సభను రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ ఆ సభ తర్వాత మూడో సభను మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించాలని నిర్ణయించింది. అదీ కూడా సీఎం కేసీఆర్ సొంత ఇలాకా గజ్వేల్‌లో దళిత, గిరిజన దండోరా మోగించేందుకు రేవంత్ రెడ్డి ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.అయితే, గులాబీ బాస్ ఇలాకాలో సభ పెట్టడం అది కూడా 24 న పెట్టడం వెనుక అటు టీఆరెస్‌ను, ఇటు బీజేపీని కూడా టార్గెట్ చేసింది కాంగ్రెస్. ఎందుకంటే అదే రోజు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ పాదయాత్ర కూడా ఈ నెల 24 నా మొదలు కానున్న నేపథ్యంలో అదే రోజు దళిత దండోరా సభ గజ్వేల్‌లో ప్లాన్ చేయడంతో ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా భావిస్తుంది కాంగ్రెస్. కేసీఆర్ సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ సభ అంటే దృష్టి మొత్తం సభ పైననే ఉంటుందనేది కాంగ్రెస్ ఎత్తుగడగా కనిపిస్తుంది.కాగా, ఈ సభను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది తెలంగాణ కాంగ్రెస్. ఈ దళిత, గిరిజన ఆత్మగౌరవ దండోరాకి భారీ సంఖ్యలో దళిత, గిరిజనులు హాజరయ్యేలా కాంగ్రెస్ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈ నెల 24న గజ్వేల్ హౌసింగ్ బోర్డ్ వద్ద ఈ దండోరా సభకు ఏర్పాట్లు చేస్తున్నారు హస్తం నేతలు. ఈ సభ ద్వారా కేసీఆర్ దళిత గిరిజనులకు చేసిన అన్యాయాలపై కౌంటర్ వాయిస్ వినిపించాలని ప్లాన్ చేస్తున్నారు టీ కాంగ్రెస్ నాయకులు. ఇప్పటికే గజ్వేల్ సభకు ఇంచార్జీ గా పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గీతారెడ్డిని నియమించింది టీ పీసీసీ. ఇక, ఇప్పటికే సభ ఏర్పాట్ల పర్యవేక్షణ ను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సారెడ్డి చూస్తున్నారు. ఇటు కేసీఆర్.. అటు బీజేపీ రెండింటినీ ఒకేసారి టార్గెట్ చేయబోతున్నారు హస్తం నేతలు.

## బంజారాహిల్స్ లో నకిలీ ఇన్స్పెక్టర్ అరెస్ట్



హైదరాబాద్,ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి: బంజారాహిల్స్ లో నకిలీ ఇన్స్పెక్టర్ గుట్టురట్టయింది. ఖమ్మం సీఐ పేరుతో ఓ డాక్టర్ కు ఫోన్ చేసి 75 లక్షలు డిమాండ్ చేశాడు. దీంతో పోలీసులకు బాధిత డాక్టర్ ఫిర్యాదు చేశారు. పోలీసులు పక్కా ప్లాన్ తో మాటు వేసి నకిలీ ఇన్స్పెక్టర్ ను పట్టుకున్నారు . గతంలో డాక్టర్ ఇంట్లో మహేష్ అనే వ్యక్తి డ్రైవర్ గా పనిచేసేవాడు. ఈ క్రమంలోనే డాక్టర్ కు సంబంధించిన కాల్ రికార్డుంగ్ లను మహేష్ తెలివిగా తీసుకున్నాడు. విషయం తెలుసుకున్న డాక్టర్ మహేష్ ను విధుల్లో నుంచి తొలగించాడు. దీంతో నకిలీ ఇన్స్పెక్టర్ అవతారమెత్తి 75 లక్షలు ఇవ్వాలని లేదంటే ..ఆడియో రికార్డింగ్ లను బయటపెడతా అంటూ బెదిరింపులకు దిగాడు. చివరికి కటకటాలపాలయ్యాడు.

## జీవోలన్నీ 24 గంటల్లో వెబ్‌సైట్ లో పెట్టాలి

ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి:ప్రభుత్వ ఉత్తర్వులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించింది హైకోర్టు. జీవో విడుదల చేసిన 24 గంటల్లో వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలని ప్రభుత్వానికి తేల్చిచెప్పింది. వాసాలమర్రిలో దళితబంధు అమలుపై హైకోర్టులో విచారణ జరిగింది. వాచ్ వాయిస్ ఆఫ్ పీపుల్ సంస్థ పిల్ పై సీజే హిమాకోహ్లీ, జస్టిస్ విజయ సేన్ రెడ్డి ధర్మాసనం విచారణ జరిపింది. నిబంధనలు ఖరారు చేయకుండానే దళిత బంధుకు నిధులు విడుదల చేశారని కోర్టుకు తెలిపారు పిటిషనర్. దళిత కుటుంబాలన్నింటికీ దళిత బంధు వర్తిస్తుందన్నారు అడ్వకేట్ జనరల్ %దీూ% ప్రసాద్. నిబంధనలు ఖరారు చేసినట్లు వివరించారు. అయితే నిబంధనలకు సంబంధించిన జీవో వెబ్ సైట్ లో లేదన్నారు న్యాయవాది శశికిరణ్. జీఓలు ప్రజలకు అందుబాటులో ఉంచడానికి ఇబ్బందేమిటని సర్కారును ప్రశ్నించింది హైకోర్టు. ఏజీ వివరణ నమోదు చేసి.. వాసాలమర్రిలో దళితబంధుపై విచారణ ముగించింది. జీవోలన్నీ 24 గంటల్లో వెబ్ సైట్ లో పెట్టాలని ఆదేశించింది.

## అంగన్ వాడీల వేతనాలు పెంపు

ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి:అంగన్‌వాడీ టీచర్లు, మినీ అంగన్‌వాడీ టీచర్లు, సహాయ సిబ్బంది వేతనాన్ని పెంచుతూ ఇవాళ(బుధవారం) తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల 30 శాతం పెంచిన క్రమంలో వీరికి కూడా వేతన పెంపును వర్తింపచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పెంపుదలతో అంగన్వాడీ టీచర్ల వేతనం గతంలో రూ. 10,500 వేతనం ఉండగా.. దానిని రూ. 13,650కి పెంచారు. మినీ అంగన్‌వాడీ టీచర్లకు రూ. 6వేలు నుంచి రూ. 7,800 లకు పెరగనుంది. అంగన్‌వాడీ ఆయాలకు రూ. 6వేలు వేతనం ఉండగా వాళ్లకు కూడా రూ. 7,800 వేతనం పెంచారు. పెరిగిన వేతనాలు జూలై నుంచి అమలు చేయనున్నట్టు ప్రభుత్వం తెలిపింది.

## 24,25తేదీల్లో తెలంగాణ ఎడ్ సెట్ పరీక్ష

హైదరాబాద్: ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ ఎడ్ సెట్ పరీక్షను ఈనెల 24, 25వ తేదీల్లో నిర్వహించనున్నారు. కరోనా నిబంధనలు పాటిస్తూ కట్టుదిట్టంగా పరీక్ష నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎడ్ సెట్ కన్వీనర్ రామకృష్ణ తెలిపారు. రెండు విడుతలుగా పరీక్ష జరగుతుందని, తొలుత ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు, తర్వాత మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఈ పరీక్షకు 42వేల 339 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారి, వీరి కోసం తెలంగాణలో 45 పరీక్షా కేంద్రాలు, ఏపీ లో 4 సెంటర్లలో పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు.

## షీనా బోరా హత్య కేసు దర్యాప్తు పూర్తి



ముంబై, ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి:దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన షీనా బోరా హత్య కేసులో దర్యాప్తు పూర్తయినట్లు సీబీఐ తెలిపింది. దీనికి సంబంధించి ప్రత్యేక కోర్టుకు సీబీఐ వివరాలు సమర్పించింది. షీనా బోరా కేసులో తదుపరి దర్యాప్తు అవసరం లేదని సీబీఐ అభిప్రాయపడింది. మాజీ మీడియా ఎగ్జిక్యూటివ్ ఇంద్రాణీ ముఖర్జీ ఈ కేసులో విచారణ ఎదుర్కొంటున్నారు. 2012లో జరిగిన ఈ హత్య 2015లో బయటపడింది. ఇంద్రాణి డ్రైవర్ శ్యామవర్ రాయ్ వేరే కేసులో అరెస్టయ్యాడు. అతని ద్వారానే షీనా బోరా హత్య కేసు బయటపడింది. ఈ కేసులో షీనా తల్లి, ప్రముఖ టీవీ ఛానెల్ యజమానురాలు ఇంద్రాణీ ముఖర్జీని అరెస్టు చేశారు. ఇంద్రాణి రెండో భర్త పీటర్ ముఖర్జీ కూడా ఈ హత్యకు సహకరించినట్లు దర్యాప్తులో తేలడంతో సీబీఐ అతన్ని కూడా అదుపులోకి తీసుకుంది.ఇంద్రాణి మొదటి భర్త కుమార్తె షీనాబోరా. 25 ఏళ్ల షీనా హత్య కేసులో ఇంద్రాణి అరెస్టైన తర్వాత సీబీఐ అధికారులు సుమారు 60 మంది సాక్షుల నుంచి వాంగ్మూలాలు సేకరించారు. ఈ కేసులో తొలి చార్జ్ షీట్ దాఖలైన తర్వాత.. కోర్టు అనుమతి తీసుకున్న సీబీఐ మరింత దర్యాప్తు చేసింది. ఈ క్రమంలోనే మరిన్ని ఆధారాలు సేకరించిన కేంద్ర దర్యాప్తు సంస్థ... మరో రెండు సప్లిమెంటరీ చార్జ్ షీట్లను దాఖలు చేసింది.

## తెలంగాణ హైకోర్టుకు ఆరుగురు కొత్త జడ్జీలు



న్యూఢిల్లీ:ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి: సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల నియామకానికి 9మంది పేర్లను కేంద్రానికి సిఫారసు చేసిన సుప్రీంకోర్టు కొలీజియం.. న్యాయాధికారుల కోటాలో తెలంగాణ హైకోర్టుకు ఆరుగురు కొత్త న్యాయమూర్తుల నియామకానికి ఉద్దేశించిన ప్రతిపాదనకు కూడా ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలో జస్టిస్ యూ.లలిత్, జస్టిస్ కనిల్కర్ ధర్మాసనం తెలంగాణ హైకోర్టుకు కొత్త జడ్జీలుగా నియమించే ప్రతిపాదనకు ఆమోదం తెలియజేసింది. తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ హిమా కోహ్లిని సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సిఫారసు చేసిన విషయం తెలిసిందే.

ఈ క్రమంలో ఇటీవల తెలంగాణ హైకోర్టు జడ్జీల సంఖ్య పెంచాలన్న ప్రతిపాదనకు అంగీకరించిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ ఇదే క్రమంలో తెలంగాణ హైకోర్టులో జడ్జీలను వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకున్నారు. తెలంగాణ హైకోర్టుకు కొలీజియం సిఫారసు చేసిన కొత్త జడ్జీల పేర్లు: పి.శ్రీసుధ,సి. సుమలత, డాక్టర్ జి.రాధారాణి, ఎం.లక్ష్మణ్, ఎన్.తుకారామ్ జీ,ఎ. వెంకటేశ్వరరెడ్డి, పి.మాధవీదేవి.


## ఇంద్రవెల్లిలో తొలి అడుగు..మూడో అడుగు కేసీఆర్ నెత్తిమీద

### రావిర్యాల కాంగ్రెస్ దళిత గిరిజన దండోరా సభలో రేవంత్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా: ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి:"ఇంద్రవెల్లిలో తొలి అడుగు పడింది... మలి అడుగు రావిర్యాలలో ఇప్పుడు వేశాం.. ఇక మూడో అడుగు పడేది కేసీఆర్ నెత్తిమీద.. టీఆర్ఎస్ ను పాతాళానికి తొక్కుతం.. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి వరుణ దేవుడు కూడా రావడం శుభసూచకం.." అని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలోని రావిర్యాలలో కాంగ్రెస్ పార్టీ 'దళిత, గిరిజన, ఆత్మగౌరవ దండోరా' బహిరంగ సభ జరిగింది. ప్రతి పార్లమెంటు పరిధిలో దండోరా సభలను నిర్వహించాలన్న పార్టీ నిర్ణయంలో భాగంగా రావిర్యాలలో నిర్వహించిన సభలో పార్టీ నాయకులతోపాటు పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు.

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వర్షం వస్తున్నా లెక్కచేయకుండా కాంగ్రెస్ కార్యకర్తలు ఓపికగా ఎదురుచూస్తున్నారని.. ప్రజల ఉత్సాహం చూస్తుంటే... కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఇంకా 19 నెలలు దరిద్రుడిలో పాలనలో ఉండాలా..అని ఎదురు చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఉప ఎన్నికలు వస్తేనే దళిత కుటుంబానికి 10 లక్షలు ఇస్తామంటున్నారని ఆరోపిపంచారు. జై భీం..జై గోండు.. అన్న వాళ్లను ఆదుకోవొద్దా.. తెలంగాణ కోసం సచ్చింది ఎవరు...? వచ్చిన తెలంగాణను దోసుకుంటుంది ఎవరు..? ఆలోచన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సోనియా గాంధీ నిర్ణయం తో (మిగతా 2లో..)





## ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి నూతన గృహప్రవేశానికి హాజరైన మంత్రి మల్లారెడ్డి

మేడిపల్లి, ఆగస్టు18 (ప్రజాపాలన ప్రతినిధి) : హబ్సిగూడ రవీంద్ర నగర్లో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మల్కాజ్గిరి లోక్సభ పార్లమెంటరీ టీఆర్ఎస్ ఇంచార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి, టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ బండారి లక్ష్మా రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, లేత ఆకుల రఘుపతి రెడ్డి ,జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవి కుమార్, కాసం మైపాల్ రెడ్డి గరిక సుధాకర్, సాయి జన శేఖర్, పళ్ళ కిరణ్ కుమార్ రెడ్డి, మురళి పంతులు తదితరులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యాల ద్వారా సమగ్ర పౌష్టికాహారం: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై18 (ప్రజాపాలన) : చిరుధాన్యాల ద్వారా అందరికీ సమగ్ర పౌష్టికాహారం అందుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రైతు వేదిక భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డి తో కలిసి ఐసిడిఎస్ సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిరుధాన్యాల కు ప్రాధాన్యత ఇస్తూ రక్తహీనత పై పోరాటం చేయవలసిన అవసరం లేదని, జిల్లాలోని అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం వద్ద ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటు చేసి చిరుధాన్యాలపై ప్రజలకు అవగాహన కల్పించి చిరుధాన్యాల వాడకం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మనోహర్, గ్రామీణ అభివృద్ధి అధికారి రవి కృష్ణ, వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారానికి పాల్పడ్డ నిందితులకు ఉరిశిక్ష వెయ్యాలి

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన పేషంట్ ఈ నెల 5వ తేదీన గాంధీ హాస్పిటల్ లో అడ్మిట్ అయిన పేషెంట్ తో వచ్చిన మహిళల మీద అత్యాచారం చేసిన వ్యక్తుల మీద కటిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు యువరాజ్ ముదిరాజ్ తెలిపారు. మహిళలు ఎక్కడ రక్షణ లేదు,ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన కొంత మంది మృగాలు మారట్లేదని, మొన్న మేడ్చల్ లో రేపు చేసిన వ్యక్తిని నిందితున్ని వదిలేశారు, అందుకే నిందితులకు భయం లేకుండా ఇలాంటివి పునరావృతం అవుతున్నాయని గాంధీ హాస్పిటల్ లో జరిగిన ఘటన శోచనీయమన్నారు. మహిళలకు ఎక్కడ రక్షణ కల్పిస్తుంది ఈ ప్రభుత్వం. మానభంగం జరిగిన వెంటనే నిందితులను దిశ కేసు లో ఎన్కౌంటర్ చేసినట్టు చేస్తేనే నేరానికి పాల్పడ్డ మృగాలకు నిజమైన శిక్ష విధించి నట్టని మహిళలను ఎక్కడికైనా ఒంటిరిగా బయటికి పంపిద్దం అంటేనే భయం వేస్తుందన్నారు. హాస్పిటల్ లో కూడా రక్షణ లేకుంటే ఈ సమాజం ఎక్కడికి పోతుందో అర్దం కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇద్దరి మహిళల మీద 8 రోజుల పాటు హత్యాచారం చేసి ఒక్క మహిళను హాస్పిటల్ లో వదిలేసి ,ఇంకొక మహిళను ఎక్కడ ఉంచారో తెలియదని, నిందితులను విచారించి ఆ మహిళ ఆచూకీ తెలుసుకొని కాపాడా ల్సిందిగా కోరుతున్నామని ఈ చర్యకు పాల్పడ్డ నిందితులను పట్టుకొని వెంటనే ఎన్కౌంటర్ చెయ్యాలని ముదిరాజ్ యువజన సమాఖ్య తరుపున రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తున్నామని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన




చేపడతామని ఆయన హెచ్చరించారు.

# హమాలీ కార్మికుల కూలీ రేట్లు పెంచాలి




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 18 (ప్రజాపాలన) : హమాలీ కార్మికుల కూలీల రేట్లును పెంచాలన్న డిమాండ్ తో చేపడుతున్న సమ్మె బుధవారం నాటికి 3 వ రోజుకు చేరుకున్నాయి. కార్మికుల రేట్లు పెంచాలన్న డిమాండ్ తో సోమవారం నుండి కార్మికులు విధులు బహిష్కరించి సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ మాలి కార్మికులు 3 రోజులుగా సమ్మె చేస్తుంటే ఆసిఫాబాద్ వ్యాపారస్తులకు హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచే విషయంలో చిత్తశుద్ధి లేకపోవడం బాధాకరం అన్నారు. 2 సంవత్సరాలకు ఒకసారి పెంచుకోవాల్సిన కూలీ రేట్లపై వ్యాపారస్తులు మానవతా దృక్పథంతో పెరిగిన ధరలకు అనుగుణంగా అగ్రిమెంట్ చేసి, మానవత్వాన్ని చాటుకోవాలన్నారు. కానీ వ్యాపారులు హమాలీ కార్మికులు 3 రోజుల నుండి సమ్మె చేసిన కార్మిక కుటుంబాలు పస్తులతో ఉన్న తమకు సంబంధం లేనట్టుగా వ్యవహరించడాన్ని %ఎఱఱ% తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు. పెరిగిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ నిత్యావసర ధరలను దృష్టిలో పెట్టుకుని కార్మికులకు ప్రస్తుత పరిస్థితుల్లో కూలీ రేట్లను 85 శాతం పెంచాలని న్యాయమైన డిమాండ్ చేసిన, వ్యాపారవేత్తలు స్పందించకపోవడాన్ని, కార్మికులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ఇప్పటికైనా కార్మికులకు కూలీ రేట్లు వెంటనే పెంచుతూ ఒప్పందం చేయాలని సి ఐ టి యు హమాలీ కార్మికులు కోరుతున్నారన్నారు. లేనిచో హమాలీ కార్మికులు సమ్మెను ఉధృతం చేయాల్సిన పరిస్థితి ఉందని, వీటికి ఆసిఫాబాద్ వ్యాపార వేత్తలు బాధ్యత వహించాలన్నారు. హమాలీ కార్మికుల నిరసన ర్యాలీ హమాలి కార్మిక సంఘం కార్యాలయం నుండి పట్టణములోని గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్, వివేకానంద చౌక్ మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి సత్తయ్య, హమాలీ కార్మికులు సధు, పురాన్, దాదాజీ, సంతోష్, తిరుపతి,సంజీవ్, వెంకటేశం, బాబు, వాంకిడి హమాలీ కార్మికులు సుధాకర్, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# సంఘాల బలోపేతానికి కృషి చేయాలి



నెల్లికుదురు,ఆగష్టు18 ప్రజా పాలన:మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి అన్నారు.బుధవారం స్థానిక ఐకెపి కార్యాలయంలో మయూరి మండల సమాఖ్య 12వ వార్షిక సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడారు.మహిళలు పొదుపుతో ఆర్థిక అభివృద్ధి చెంది ఆదర్శంగా నిలవాలని అన్నారు.సమిష్టి నిర్ణయాలు తీసుకొనిమయూరి మండల సమైక్యను మరింత ముందుకు పోయి జిల్లాలోనే అగ్రగామి సమాఖ్య గా నిలవాలని అన్నారు. అనంతరం నూతన మండల సమాఖ్య కార్యవర్గాన్నిఎంపీపీ మాధవి,డిఎంజిరమేష్ సమక్షంలో ఎన్నుకున్నారు.మండల సమాఖ్య అధ్యక్షురాలిగా మండలంలోని చిన్న నాగారం గ్రామానికి చెందిన నాయిని కోమలత,ఉపాధ్యక్షురాలిగా శ్రీలత(రావిరాల), ప్రధానకార్యదర్శిగా సంధ్య(శ్రీరామగిరి), సహాయకార్యదర్శిగావిజయ(ఎర్రబెల్లిగూడెం), కోశాధికారిగా మంజుల(రాజులకొత్తపల్లి)తోపాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలోవైస్ఎంపీపీ జెల్లవెంకటేష్,తశిల్దార్ రఫీయుద్దీన్,ఎంపిడిఓవేణుగోపాల్ రెడ్డి,ఎపిఎంసంఘఉపేందర్,సిసిలురామానుజం,నలమాససురేష్,దద్దుమహేందర్,బొడ్డువెంకటేశ్వర్లు, పుష్పలత, బిర్రు యాకయ్య తో పాటు ఆయా గ్రామాల గ్రామైక్య సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లిలో తొలి అడుగు.. మూడో అడుగు కేసీఆర్ నెత్తిమీద

(మొదటి పేజీ తరువాయి)

ప్రగతి భవన్ లో పిడుగు పడిందని, కేసీఆర్ గుండెల్లో గుబులు పుట్టిందన్నారు. అందుకే కాలు కాలిన పిల్లి లెక్క కేసీఆర్ తెలంగాణలో తిరుగుతున్నాడని అన్నారు. కేసీఆర్ ఇస్తా అన్న 10 లక్షలు నీ భిక్ష ఎంత మాత్రం కాదని, పేద ప్రజల పన్నుల తో వచ్చిన డబ్బే ఇస్తున్నారు. ఇచ్చే 10 లక్షల్లో నీ ఫామ్ హౌజ్ నుండి ఇస్తున్నవా..? అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పదేండ్ల కిందనే భూములు ఇచ్చాం..ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం, రిజర్వేషన్ ఇచ్చింది మేము, ఉపాధి ఇచ్చింది మేము... ఫీల్డ్ అసిస్టెంట్లను రోడ్డు మీద పడేసింది నువ్వు.. నీకు అమ్ముడు పోయిన ఎమ్మెల్యేలు నీ మోచేతి నీళ్లు తాగుతారు, కానీ తెలంగాణ బిడ్డలు స్వేచ్ఛ కోరుకుంటున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. కేసీఆర్ హాయాంలో ఉద్యోగాలు వచ్చాయా ? పావలా వడ్డీ లు వచ్చాయా ? కానీ కేసీఆర్ కుటుంబంలో ఐదుగురికి ఉద్యోగాలు వచ్చాయని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ వచ్చాక అమరుల కుటుంబాలకు ఏమొచ్చిందని ప్రశ్నించారు.

ఏడేళ్లు హక్కులు కాలరాసిన ద్రోహి కేసీఆర్: ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్

ఏడు సంవత్సరాలు దళితుల హక్కులని కేసీఆర్ కాలరాశాడని ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ ఆరోపించారు. కెసిఆర్ ఊసరవెల్లి లా రంగులు మారుస్తున్నాడని ఆయన విమర్శించారు. పార్లముంటలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రవేశపెట్టిన బిల్లును పాస్ చేసిన తల్లి మీరాకుమారి హైదరాబాద్ వస్తే కేసీఆర్ కనీసం అపాయింట్మెంట్ ఇవ్వలేదని ఆయన విమర్శించారు. మీరాకుమారికి అపాయింట్మెంట్ ఇవ్వని కెసిఆర్ ఆమె తండ్రికి పూలమాల వేశాడని అన్నారు. పోడు భూములు , మూడు ఎకరాల భూమి ,రిజర్వేషన్లు ఇవ్వని దళిత బంధా..? ..దళిత రాక్షసా..? ఏనాడూ అంబేద్కర్ కు పూల మాల వేయని కేసీఆర్ నిన్న అంబేద్కర్ కి పూలమాల వేశాడని ఆయన ఎద్దేవా చేశారు.


కేసీఆర్ మాట తప్పడంటున్నారు.. మరి దళితుడ్ని సీఎం చేయలేదని క్షమాపణ చెప్పండి

తెలంగాణలో దొరసామ్యం కొనసాగుతుందని, కేసిఆర్ మాట అంటే తప్పడు అంటున్న ఆయన తనయుడు మంత్రి కేటీఆర్, దళితున్ని సీఎం చేయలేదు కదా, క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే సీతక్క డిమాండ్ చేశారు. దళితులకు దళిత బంధు కింద పది లక్షలతో పాటు మూడెకరాల భూమి ఇవ్వాల్సిందేనని ఆమె స్పష్టం చేశారు. అణగారిన వర్గాలు ఐక్యం కావాలని, దళిత బంధు మాదిరిగా గిరిజన, మైనార్టీల, మహిళల, బీసీల, బడుగు జీవుల బంధులు కూడా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అన్ని బంధులు ఇచ్చి తాగుడు బంద్ చేయాలని ఎమ్మెల్యే సీతక్క సూచించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా దళిత బందు అమలు చేయాలి

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 18 (ప్రజాపాలన) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ కోరారు. ఈ డిమాండ్ తో ఈ నెల 24న తేదీన జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమిలో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 17 లక్షల దళిత కుటుంబాలు సామాజికంగా ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కావున ఏకకాలంలో దళిత బంధు పథకంకు లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని డిమాండ్ చేశారు. కులాంతర వివాహం జంటల పారితోషికం రూ 2 లక్షల 50 వేల లబ్ధిదారులకు ఇవ్వడంతో తెలంగాణ ప్రభుత్వం గత ఏడాది కాలంగా పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. తక్షణమే విడుదల చేయాలని, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు గత వార్షిక ప్రణాళికలు ఎంపికైన లబ్ధిదారులకు నేటి వరకు సబ్సిడీ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ప్రస్తుత సంవత్సరం కార్పొరేషన్ రుణాల ఎంపిక జరపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ నాయకులు అనార్కర్ వెంకటేష్, రాజగోపాల్, శర్మ, మహేశ్వర్, సాయి కుమార్ లు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా చౌడంనరసింహారావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు, ఆగస్టు 18 ,ప్రజా పాలన ,ప్రతినిధి ,జూలూరుపాడు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా చౌడం నరసింహారావు తిరిగి రెండవసారి నియమించబడ్డారు .బుధవారం వైరా నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ నియామక పత్రం అందజేశారు ,ఈ ఎన్నిక పట్ల జూలూరుపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెరాస పార్టీ జిల్లా నాయకులు లు పిఎసిఎస్ చైర్మన్ లేళ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నరసింహారావు నీఅభినందించి మిఠాయిలు పంచి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు ,ఈ సందర్భంగా పలువురు మండల తెరాస పార్టీ నాయకులు నరసింహారావు ని అభినందించారు ,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎదళపల్లి వీరభద్రం ,రమిశెట్టి నాగేశ్వరరావు ,నున్న రంగారావు ,పోతురాజు నాగరాజు, తోట శ్రీను, పాతర్ల పార్టీ సతీష్ ,పణితి వెంకటేశ్వరరావు ,బానోత్ ధర్మ, ఏఎంసి ,హెచ్ ,నరసింహారావు ,బోడా నాగరాజు , ముదిగొండ రమేష్ , వెంకటేశ్వర్లు ,ధరావత్ లక్ష్మీనారాయణ ,యువజన నాయకులు గుగులోతు చంటి, మోదుగు మహేందర్ కుమార్ ,మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# దిశ దశ లేకుండా నేపాల్ రాజకీయాలు

ఖాట్మాండు, ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి: నిరుపేద దేశమైన నేపాల్ రాజకీయాలు దశ దిశ లేకుండా సాగుతున్నాయి. అత్యున్నతమైన ప్రధాని పీఠం ఆటలో అరటి పండులా మారిపోయింది. ఈ హిమాలయ పర్వత దేశం ప్రధానిగా సూర్యబహదూర్ దేవ్ బా ప్రమాణ స్వీకారం చేయడంతో గత డిసెంబరు నుంచి కొనసాగుతున్న ప్రతిష్ఠంభనకు తాత్కాలికంగా తెరపడినట్లయింది. 74ఏళ్ల దేవ్ బా నేపాలీ కాంగ్రెస్ నాయకుడు. ఆయన ప్రధాని పదవిని చేపటట్టం ఇది అయిదోసారి. భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ మాదిరిగా నేపాల్లో నేపాలీ కాంగ్రెస్ కు సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. అది దేశంలోని అత్యంత పురాతనమైన పార్టీ. అంతేకాక నేపాలీ కాంగ్రెస్ కు భారత్ అనుకూల పార్టీ అన్న పేరుంది. ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులకు భారత్ లోని వివిధ పార్టీల నాయకులతో వ్యక్తిగతంగా సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. నిన్న మొన్నటి దాకా దేశాన్నేలిన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్ నాయకుడు, మాజీ ప్రధాని ఖడ్గ ప్రసాద్ శర్మ ఓలీకు భారత్ వ్యతిరేకిగా, చైనా అనుకూల వాదిగా పేరుంది. ఆయనను అధికారంలో కొనసాగించేందుకు తెరవెనక చైనా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కొత్త ప్రధాని దేవ్ బా హయాంలో అయినా దెబ్బతిన్న భారత్ ? నేపాల్ సంబంధాలు గాడిన పడే అవకాశం ఉందని దౌత్యవర్గాలు విశ్లేషిస్తున్నాయి. నేపాల్ రాజకీయాలను అర్థం చేసుకోవాలనుకుంటే ఏడు నెలలకు ముందుకు వెళ్లాలి. అధికార కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్ లో వర్గ పోరు కారణంగా ప్రధాని శర్మ ఓలీ గత ఏడాది డిసెంబరు 20న పార్లమెంటును రద్దు చేశారు. అంతేకాక ఏప్రిల్ 30, మే 10ల్లో ఎన్నికలకు ఆదేశించారు. దీనిని సవాలు చేస్తూ కొందరు నాయకులు సుప్రీంకోర్టుకు వెళ్లడంతో పార్లమెంటును పునరుద్ధరిస్తూ ఫిబ్రవరి 23న తీర్పిచ్చింది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో మళ్లీ ఓలీ నే ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.పార్టీలో పరిస్థితులు సజావుగా లేకపోవడంతో మే 22న రెండోసారి సభను రద్దు చేశారు. నవంబరు 12, 19ల్లో ఎన్నికల కు ఆదేశించారు. దీనిపైనా కొందరు నాయకులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దాదాపు 30 పిటిషన్లు దాఖలయ్యాయి. సభను పునరుద్ధరించడంతోపాటు, మెజార్టీ ఉన్నందున తనకు ప్రధాని పదవి అప్పగించేలా ఆదేశించాలని కోరుతూ నేపాలీ కాంగ్రెస్ నాయకుడు సూర్య బహదూర్ దేవ్ బా కూడా సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చోలేంద్ర షంషేర్ రాణా ఆధ్వర్యంలోని అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం రాజ్యాంగంలోని 76(5) అధికరణం ప్రకారం దేవ్ బా కు అను కూలంగా తీర్పిచ్చింది. ధర్మాసనం ఆయనకు అనుకూలంగా తీర్పి వ్వడంతో జులై మొదటివారంలో దేవ్ బా బాధ్యతలు చేపట్టారు.నేపాల్ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారీ ప్రధానిగా దేవ్ బా చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మాజీ ప్రధాని ఓలీకి అధ్యక్షురాలు భండారీ సన్నిహితురాలన్న పేరుంది. ఆమె ఓలీకి అనుకూలంగా గతంలో అనేక నిర్ణయాలు తీసుకున్నారు. దేవ్ బా మొన్నటివరకు ప్రతిపక్ష నాయకుడిగా కొనసాగారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో నవంబరు 12, 19 తేదీల్లో జరగాల్సిన ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. మరోవక్క న్యాయస్థానం తీర్పుపై ఓలీ పార్టీ నిరసన వ్యక్తం చేసింది. కోర్టు ఉద్దేశ పూర్వకంగానే విపక్షాలకు అనుకూలంగా తీర్పిచ్చిందని మాజీ ప్రధాని ఖడ్గ ప్రసాద శర్మ ఓలీ ఆరోపించారు. బహుళ పార్టీ పార్లమెంటరీ వ్యవస్థ గల తమ దేశంలో ఈ తీర్పు ప్రభావం దీర్ఘకాలం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మొత్తం మీద ఏడు నెలలుగా కొనసాగుతున్న నేపాల్ రాజకీయ ప్రతిష్ఠంభనకు దేవ్ బా పీఠం ఎక్కడంతో తాత్కాలికంగా తెర పడినట్లయింది. దేవ్ బా రాకతో నేపాల్, భారత్ సంబంధాలు మళ్లీ పూర్వ వైభవం పొందగలవన్న ఆశాభావం వ్యక్తమవుతోంది. అయితే ఆయన ఎంతకాలం పదవిలో కొనసాగుతారన్న విషయంపైనే ఇది ఆధారపడి ఉంటుంది.

# 30 వేల కోట్లే లక్ష్యంగా లిక్కర్ పాలసీ

హైదరాబాద్, ఆగస్టు 18, :కొత్త లిక్కర్ పాలసీపై దృష్టి పెట్టింది తెలంగాణ సర్కార్. జీఎస్టీ తర్వాత ఖజానాకు అధిక ఆదాయం ఎక్సైజ్ శాఖ నుంచే వస్తోంది. దీంతో ఈ ఏడాది మద్యం అమ్మకాలు, షాపుల వేలం ద్వారా ఈ ఏడాది దాదాపు 12 వందల కోట్ల రూపాయలు ఆర్జించాలని తెలంగాణ ఎక్సైజ్ శాఖ టార్గెట్ గా పెట్టుకుంది. తాజా లెక్కల ప్రకారం ఖజానాకు ఏటా 24 వేల కోట్లకు పైగా ఆదాయం వస్తుండటంతో.. మద్యం అమ్మకాలపై మరింత ఫోకస్ పెడుతోంది తెలంగాణ సర్కార్. అక్టోబర్లో మద్యం షాపుల లైసెన్స్ గడువు ముగియనుండటంతో? ఇప్పటినుంచే కొత్త మద్యం పాలసీని అమలు చేసేందుకు ప్లాన్ చేసింది.రాష్ట్రంలో మొత్తం 200 లిక్కర్ స్టోర్‌లు.. 2,216కు పైగా లిక్కర్ షాపులు? హైదరాబాద్ అడ్డాగా పదుల సంఖ్యలో పబ్బులు, వందల సంఖ్యలో బార్లు ఉన్నాయి. మందు బాబుల ద్వారా ఏటా.. తెలంగాణ ఎక్సైజ్ శాఖకు కాసుల వర్షం కురుస్తుంది. 2019 సెప్టెంబర్ నుంచి 2021 సెప్టెంబర్ వరకు రెండేళ్ల లైసెన్స్ గడువు కోసం షాపులు, బార్లు, లిక్కర్ స్టోర్‌ల ఓనర్లు టెండర్లలో పాల్గొన్నారు. ఈ టెండర్ల ద్వారా? రెండేళ్లకు గాను కేవలం లైసెన్స్ కోసమే ఎక్సైజ్ శాఖకు 600 కోట్ల రూపాయల వరకు ఆదాయం వచ్చింది. అయితే? ఈ అక్టోబర్‌తో గడువు ముగియనుంది. దీంతో కొత్త టెండర్లు వేయాలని బిడ్డర్లను ఆహ్వానించేందుకు ఎక్సైజ్ శాఖ సిద్ధమవుతోంది.రాష్ట్రం ఏర్పడ్డాక? 80 కొత్త బార్లకు అనుమతిచ్చింది ఎక్సైజ్ శాఖ. అయితే? పలు కారణాల వల్ల లైసెన్స్ పొందిన షాపులు.. నిర్వహణలో లేవని ఎక్సైజ్ శాఖ లెక్కల్లో తేలాయి. వీటి స్థానంలో మరో 200 కొత్త లిక్కర్ స్టోర్లకు అనుమతినివ్వాలని ప్రణాళికలు వేస్తోంది ప్రభుత్వం. మండలాలు, మున్సిపాలిటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు అధికంగా జరిగే ప్రాంతాల్‌లో లిక్కర్ షాపులకు అనుమతివ్వాలన్నది ఎక్సైజ్ శాఖ ఆలోచనగా తెలుస్తోంది. కొత్తగా రానున్న మద్యం పాలసీలో? వేలం కోసం దరఖాస్తు ఫీజును కూడా పెంచాలని డిసైడ్ అయ్యింది ప్రభుత్వం.

# కబ్జాదారుల నుండి ఇబ్రహీంపట్నం కుంటలు, చెరువులను కాపాడాలని తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత





ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18 ప్రజాపాలన ప్రతినిధి. :ఇబ్రహీంపట్నం లోని చెరువులు, కుంటలను భూ కబ్జాదారులు నుండి రక్షించి శాటిలైట్ ద్వారా రీ సర్వే చేసి ఎఫ్ టి ఎల్ హద్దులు ఏర్పాటు చేసి మత్స్యకార సొసైటీ కి ఐదు లక్షల రూపాయలు వంద శాతం సబ్సిడీతో రుణాలు, ఎం సి డి సి ద్వారా రెండో విడత మత్స్యకారులకు సంక్షేమ పథకాలు అందజేయాలని ప్రతి సొసైటీ సభ్యులకు మోటార్ సైకిళ్ళు ఇచ్చి ప్రతి మండల కేంద్రంలో 25 లక్షల వ్యయంతో చేపల మార్కెట్ ను నిర్మించాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి మత్స్యకారులకు పెన్షన్, సహజంగా మనిషి మరణించిన మత్స్యకారులకు ఆరు లక్షల ఎక్స్గ్రేషియా, వయసు పరిమితి 60 సంవత్సరాల వరకు పెంచాలని పలు సమస్య లతో కూడిన వివరాలు బుధవారం నాడు ఇబ్రహీంపట్నం మండలం తహసీల్దారు వెంకటేశ్వర్లుకు మత్స్య కార్మిక సోదరుల తరపున వినతిపత్రం అందజేయుడం జరిగింది. ఇబ్రహీంపట్నం మండల కమిటీ తరుపున విన్నవించే విషయం ఏమనగా మండలంలో ఇబ్రహీంపట్నం రాయపోలు , పోల్కంపల్లి, నాగన్ పల్లి, దండుమైలారం, శేరిగూడ, మలిశెట్టిగూడా, రాందాస్ పల్లి, పురుష సొసైటీలు 7 మహిళల సొసైటీలు 3 ఉన్నాయన్నారు. అదేవిధంగా కప్పాడు, కొంగరకలాన్, వెలిమినేడు, మంగళపల్లి, పోచారం, గ్రామాల్లో సొసైటీలు చేసుకోవడానికి అవకాశాలు ఉన్నా ఇప్పటికీ చేసుకోకపోవడంతో గ్రామాల మత్స్యకారులు సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని తెలిపారు. కనుక మత్స్యకారులకు గత సంవత్సరం భారీ వర్షాల వల్ల చెరువులోకి పెద్ద సగం వరకు నీళు వచ్చినా దానివల్ల మత్స్యకారుల కుటుంబాలకు ఉపయోగం లేకుండా పోయిందని మత్స్యకార సోదరులు ఆరోపిస్తున్నారు. పెద్ద చెరువులో వేసిన చేపలు పట్టుకోరాకుండా సర్కార్ కంప చెట్లు ఉన్నాయని దీంతో మత్స్యకారులు వృత్తిపై ఆధారపడి సుమారు నాలుగు వందల కుటుంబాలు అనేక ఇబ్బందులతో రోడ్డున పడుతారని తెలిపారు. చెరువులు కుంటల పై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల బతుకులు ఆగమ్యగోచరంగా మారాయని దీంతోపాటు ప్రకృతి వైపరీత్యాలతో ఈ ప్రాంతంలో చెరువులు,కుంట కట్టలు తెగిపోయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారే తప్ప ఇప్పటికీ మరమ్మతులు చేయక పోవడం దురదృష్టకరమని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెరువులు కుంటల భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టాలని చెరువులకు ప్రత్యేక బడ్జెట్ 10 లక్షల రూపాయలు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని ప్రభుత్వం ఇచ్చే ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం వల్ల సరిగ్గా ఉపయోగం లేదు కనుక ఈ సంవత్సరం లో వేసిన చేప పిల్లలు ఇప్పటికీ 100, 200 గ్రాముల కంటే ఎక్కువ సైజు పెరగలేదని నాసిరకం చేపపిల్లలు ఇవ్వడం వల్ల మత్స్యకారులకు తీవ్రమైన నష్టం జరిగిందని అన్నారు.కావున ప్రతి బ్యాంక్ అకౌంట్ లో నేరుగా డబ్బులు జమ చేసి నూతన సొసైటీల కోసం దరఖాస్తు చేసుకున్న మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ మత్స్య కార్మిక సంఘం ఇబ్రహీంపట్నం మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చెనమోని శంకర్, దూస వెంకటేష్, కావలి లక్ష్మణ్, పూల యాదయ్య, రమణ మౌని రాజు, పిట్టల శేఖర్, గోల్డ్ నరసింహ, మైలారం యాదయ్య , బి.నరేందర్, కాగు శ్రీకాంత్, బాల గణేష్, శంకర్ చొప్పరి మంగ , అరే అండాలు, దూసరి ఈశ్వరమ్మ, సొసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




## పీర్జాదిగూడ కార్పోరేషన్లో రూ 1.34 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి మల్లారెడ్డి

మేడిపల్లి, ఆగస్టు18 (ప్రజాపాలన ప్రతినిధి)పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపనలో రాష్ట్ర కార్మిక %ద% ఉపాధి శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినారు. ఈ మేరకు మున్సిపల్ సాధారణ నిధులు రూ 24.00లక్షల వ్యయంతో 10వ డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ వీరమల్ల సుమలత సత్యనారాయణలతో కలిసి మంత్రి మల్లారెడ్డి సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. రూ 20.00లక్షల వ్యయంతో 6వ డివిజన్ రాయంచ కాలనీలో స్థానిక కార్పొరేటర్ కొల్లూరి మహేష్ తో కలిసి మంత్రి పార్కును ప్రారంభించారు. రూ 21.00లక్షల వ్యయంతో 18వ డివిజన్ న్యూ శ్రీ రాం నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్ తో కలిసి మంత్రి సి.సి రోడ్డు పనులు ప్రారంభించారు. రూ 29.70లక్షల వ్యయంతో 15వ డివిజన్ విహారిక కాలనీలో స్థానిక కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ తో కలిసి మంత్రి సి.సి రోడ్డు పనులు ప్రారంభించారు. రూ 14.00లక్షల వ్యయంతో 2వ డివిజన్ ధరణి కాలనీలో స్థానిక కార్పొరేటర్ సుభాష్ నాయక్ తో కలిసి మంత్రి పార్కును ప్రారంభించారు. రూ 25.80లక్షల వ్యయంతో 14వ డివిజన్ వినాయక్ నగర్ మరియు వివేకానంద నగర్ కాలనీలలో పాశం శశిరేఖ బుచ్చి యాదవ్ తో కలిసి మంత్రి సి.సి రోడ్డు పనులు ప్రారంభించారు.అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో పాల్గొని 44 మంది లబ్ధిదారులకు (ఒక్కరికి రూ??1,00,116-00లు) చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో మంచి మంచి పథకాలు అమలు చేస్తున్నదని, ప్రతి ఒక్కరు ప్రభుత్వం నుండి లబ్ధి పొందుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, కమీషనర్ ఎం.శ్రీనివాస్, తహసీల్దార్ ఎస్తేరు అనిత, డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు బచ్చ రాజు,మద్ది యుగేందర్ రెడ్డి, అమర్ సింగ్, భీంరెడ్డి నవీన్ రెడ్డి, ఎన్. మధుసూదన్ రెడ్డి, ఎంపల్ల అనంత్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బొడిగే రాందాస్ గౌడ్, చిలుముల జగదీశ్వర్ రెడ్డి, షేక్ ఇర్ఫాన్, పార్టీ నాయకులు పప్పుల అంజి రెడ్డి, మాదుగుల చంద్రా రెడ్డి, యాసారం మహేష్, బొడిగే కృష్ణా గౌడ్, లేతాకుల రఘుపతి రెడ్డి, వీరమల్ల సత్యనారాయణ, తూముకుంట్ల శ్రీధర్ రెడ్డి, పాశం బుచ్చి యాదవ్, బండారు రవీందర్, కుర్ర శ్రీకాంత్ గౌడ్, అలువాల దేవేందర్ గౌడ్, చెరుకు పెంటయ్య గౌడ్, జావిద్ ఖాన్, పట్టణ పెద్దలు, పార్టీ నాయకులు, మహిళలు, కల్యాణ లక్ష్మీ లబ్ధిదారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల గిరిజనుల మహా సభకు బయలుదేరిన మీర్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు

బాలాపూర్: ఆగస్టు18, ప్రజాపాలన: కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజలకు అభిమానం ప్రేమ అనురాగం తో కలిసి వస్తున్న ప్రభంజనమని మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని కార్పొరేషన్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు యువకులు ప్రశాంతి హిల్స్ లో మొదలై ర్యాలీ బాలాపూర్ చౌరస్తా నుండి రవిరాల మహా సభకు పెద్ద సంఖ్యలో బయలుదేరినారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ...,. తెలంగాణ ప్రభుత్వం మభ్యపెట్టి మోసం చేస్తున్నారు. కెసిఆర్ ఇంక మోసం చేయాలని మాయమాటలు చెప్పాలనుకున్న యావత్ తెలంగాణ ప్రజలందరూ గమనిస్తూనే కెసిఆర్ కు బుద్ధి చెప్పడం ఖాయం అని హెచ్చరించారు. ఐదేళ్ల తో ఆదరించే హస్తం వచ్చిందని, ఆదరించి గుణం కలిగిన రేవంతన్న ఉన్నాడని, గుండెల నిండుగా దాచుకున్న అభిమానంతో దళితులు గిరిజనులు ఒకే తాటిపై నిలబడి ఓడించడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువకులు అభిమానులు మహిళా మణులు రవిరాల లో జరుగుతున్న దళితుల గిరిజన ఆత్మ మహా గౌరవం సభ జయప్రదం చేయాలని ప్రతి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కార్పొరేషన్ కంటెస్టెంట్ కార్పొరేటర్లు, యువకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేసేది సిపిఎం మాత్రమే




వలిగొండ ప్రజాపాలన ప్రతినిది నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా సమస్యలను పరిష్కారం చేసేది ప్రజల తరపున పోరాడేది కేవలం సిపిఎం పార్టీ మాత్రమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. గోపరాజుపల్లి గ్రామంలో సిపిఎం 10వ మహాసభ సిపిఎం మండల నాయకులు గాజుల ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నాటి నైజాం కాలం నుండి నేటి వరకు ప్రజాసమస్యలపై దోపిడి వర్గాల పీడనపై పోరాడేది ప్రజల హక్కులను కాపాడేది సిపిఎం పార్టీ మాత్రమేనని సిపిఎం ఆయన అన్నారు. నాడు అనేక మంది మహా నాయకులు పోరాటాల వల్ల అనేక కార్మిక ప్రజల హక్కులు సాధించ పడ్డాయని నేడు అధికారంలో ఉన్న బిజెపి రోజుకొక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ డాక్టర్ బి,ఆర్,అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చివేసే కుట్రలు చేస్తున్నారని కార్మిక హక్కుల్ని కలరాస్తున్నాయని అన్నారు. దేశంలో నిరుద్యోగాన్ని నిర్మూలిస్తామని అనేక హామీలు ఇచ్చి నేడు దాన్ని తుంగలో తొక్కి పాలన సాగుతోందని ఏటా కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి వాటిని విస్మరించారన్నారు. రైతువ్యతిరేక వ్యవసాయ చట్టాలు తెచ్చి వ్యవసాయ రంగాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రజలకిచ్చిన హామీలు అమలుకు నోచుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. దళితులకు ఇస్తానన్న మూడెకరాల భూమి పథకం ప్రచార పథకంగా మార్చారని 7 ఏండ్లల్లో కేవలం 32 జిల్లాలో 549 కోట్లు కేటాయించి 12,393 ఏకరాలని 5,759 దళిత కుటుంబాలకు పంపిణీ చేశారని,రాష్ట్రంలో 3లక్షల దళిత కుటుంబాలకు భూమి లేదని,ప్రభుత్వం ఇచ్చిన ఈ భూములు కూడా సేద్యానికి పనికిరాని భూములు ఎక్కువగా ఉన్నాయని, రెండు ప్రభుత్వాలు ప్రజా సమస్యల్ని విస్మరించి పాలను కొనసాగిస్తున్నాయని,ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజలందరూ సిపిఎం పార్టీ చేస్తున్న పోరాటాల్లో భాగస్వాములు కావాలని ప్రత్యక్షంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు పైళ్ల ఆశయ్య పాల్గొని మాట్లాడుతూ టీఆరెస్ ప్రభుత్వం ఉప ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అమలు వాటిని అక్కడికే పరిమితము చేసి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేషం,మండల కార్యదర్శి మద్దెల రాజయ్య,జిల్లా కమిటి సభ్యులు సిర్పంగి స్వామి, మండల కమిటీ సభ్యులు తుర్కపల్లి సురేందర్,కర్ణకంటి యాదయ్య,శాఖ కార్యదర్శి సంగపాక భిక్షపతి,గాజుల మల్లయ్య,ఏనుగు నర్సింహా,సలిగంజి మురళి,ఐలయ్య,నర్సింహా,వెంకటేశం,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన విగ్రహ ప్రతిష్టాపన చేసిన జియం శ్రీనివాస్



మందమర్రి 18ఆగష్టు ప్రజాపాలన ప్రతినిది :మందమర్రి ఏరియా కెకెఒసి లోని బుదవారం నూనంగా నిర్మించిన ఆలయంలో మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మందమర్రి ఏరియా జియం చింతల శ్రీనివాస్ దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని తిలకించి భక్తిపారవశ్యంతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన హోమ కార్యక్రమం అందరిని ఆకట్టుకున్నది. అమ్మ వారి అనుగ్రహం సింగరేణి కార్మికులందరికి ఉండాలని శ్రీనివాస్ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి టిబిజికెఎస్ మిర్యాల రాజిరెడ్డి, ఎఐటియుసి జనరల్ సెక్రటరీ వి సీతారామయ్య, జియం (కార్పొరేట్)ఎడ్యుకేషనల్ కె పద్మనాభరెడ్డి దంపతులు, కెకెఒసి మేనేజర్ మల్లన్న దంపతులు, టిబిజికెఎస్ వైస్ ప్రసిడెంట్ మేడిపల్లి సంపత్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మార్కెటింగ్ జియం రవి శంకర్



మందమర్రి 18 ఆగష్టు ప్రజాపాలన ప్రతినిది : మందమర్రి ఏరియా లో అన్ని ఏరియాల జియంలు, ప్రాజెక్టు ఆఫీసర్లతో బుదవారం జియం మార్కెటింగ్ రవి శంకర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్లో బొగ్గు రవాణాలో ఉన్న ఇబ్బందులు వాటిని అదిగమించడానికి తీసుకోవల్సిన చర్యలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, డిజియం కెకె గ్రూప్ ఏజెంట్ రామ్చందర్, డిజియం ఐఈడి రాజన్న , ఆర్ కె ఒసి ప్రాజెక్టు ఆఫీసర్ మధుసూదన్, కెకెఒసి ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్, కెఎస్ పిటి గ్రూప్ ఏజెంట్ రాజేందర్, ఎస్ ఈ ఈ అండ్ ఎం , సి హెచ్ పి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం పనులలో హడావిడి ఉండొద్దు



వికారాబాద్ బ్యూరో 18 ఆగస్ట్ ప్రజా పాలన : హరితహారం పనులలో నాణ్యత లేకుండా హడావిడిగా చేయరాదని సంబంధిత అధికారులకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ పౌసుమి బసు సూచించారు. బుధవారం వికారాబాద్ మండలంలో ఎంపిడిఒ సుభాషిణి ఆధ్వర్యంలో ఎంపిఓ నాగరాజు, గ్రామ సర్పంచ్ దొడ్ల లలిత నర్సింహారెడ్డి, ఏపిఓ శ్రీనివాస్ లతో కలిసి అవెన్యూ ప్లాంటేషన్ కు తవ్విన గుంతల వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామ ప్రవేశ ప్రధాన రోడ్డుకు ఇరువైపులా రెండు మూడు లైన్లు వచ్చేలా గుంతలు తీయాలని పేర్కొన్నారు. విద్యుత్ వైర్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, ట్రాన్స్ ఫారమ్ లు వచ్చిన చోట కనీసం రెండు వరుసలు వచ్చే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని ఉద్బోటించారు. విద్యుత్ వైర్లు ఉన్న చోట చిన్న జాతి మొక్కలు నాటితే ఏ ఉపద్రవం ముంచుకరాదని వివరించారు. ఆర్ అండ్ బి రోడ్డు నుండి పాతూర్ గ్రామం దూరాన్ని అనుసరించి మొక్కలు నాటాలని చెప్పారు. చేసే పనిలో అలసత్వం చూపరాదని హెచ్చరించారు. ఇప్పటి వరకు ఎన్ని గుంతలు తీశారని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి సుహాసినిని అడిగారు. 400 గుంతలు తవ్వించామని కలెక్టర్ కు సమాధానం చెప్పారు. మిగిలిన గుంతలను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఏఈ, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

## సంపాదకీయం

**గురువారం 19, ఆగష్టు 2021**

# నల్లమల మండుతూనే ఉన్నది

ప్రతిసంవత్సరం వర్షాకాలం ప్రారంభంలో తెలంగాణ ప్రభుత్వం చెట్లు నాటే కార్యక్రమాన్ని హరితహారం పేరుతో అటవీ అధికారులకు అప్పజెబుతోంది. ఎక్కడా జాగ దొరకనట్లుగా వారు నేరుగా ఆదివాసీలు సాగుచేసుకునే భూమిలో ప్రవేశించి కేసీఆర్ ఇచ్చిన మొక్కలు నాటుతున్నారు. 2021 జూలై 2న నల్లమల అటవీ అధికారులు నాగర్‌కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ మండలం, మాచారం గ్రామంలోని 23 చెంచు కుటుంబాలు సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూమిలో హరితహారం దించడానికి వచ్చారు. ఏనాడూ లేని విధంగా అధికారులు ఈ సంవత్సరం ఈ ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయం చేయకూడదని గత నెల రోజులుగా ఇబ్బంది పెడుతున్నారు. ఈ క్రమంలోనే అటవీ అధికారులు ఆ రోజు పోడు భూములలో బేస్‌లైన్ వేయడానికి వచ్చారు. ఆదివాసీలు అధికారులను అడ్డుకున్నారు. వాగ్వివాదాలు మొదలై ఆవేశాలకు లోనయ్యారు. ఉన్న ఒక్క జీవనాధారం దూరమవుతుందని భయాందోళనకు గురైన ఆదివాసీలు తీవ్ర మనోవేదనకు గురైనారు. ఈ భూములే మా జీవనాధారం ప్రభుత్వం వాటిని తీసుకుంటే మేము ఎలా బతకాలనే ఆలోచన వారిని తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేసింది. ఎన్నో ఏళ్లుగా తాము ఈ భూములు సాగు చేసుకొని బతుకుతున్నామని ఇవి లేకపోతే మాకు జీవనం లేదని, వీటిని కాపాడుకోవడానికి ఇదే గడ్డమీద మేము చావడానికి సిద్ధమని అంటూ పార్వతి అనే చెంచుమహిళా రైతు ఆవేశానికి లోనై పక్కనే ఉన్న మరో మహిళ చేతిలోని పెట్రోల్ బాటిల్ లాక్కొని అటవీ అధికారిపై పోసింది. తగల బెట్టడానికి యత్నించింది. టిల్లరులో నింపడానికి పొలంలోకి తీసుకువచ్చిన బాటిల్ అది. తెలిసో తెలియకో క్షణికావేశంలో జరిగిన ఈ చర్య వల్ల ఉడుతనూరు పార్వతితో పాటు మల్లమ్మ, నిరంజన్, మల్లయ్యలు చట్టం ఉచ్చులో చిక్కుకున్నారు. గత నెల రోజులుగా అటవీ అధికారులు పెడుతున్న బాధలతో గుండెల్లో గూడు కట్టుకున్న ఆగ్రహం ఒక్కసారిగా బద్దలైంది. ఈ దావానలానికి ఎవరు బాధ్యత వహించాలి? రాజ్యం ఆధునిక తెలివితేటలున్న అధికారులకు అక్షరజ్ఞానం లేని అమాయకపు ఆదివాసుల మధ్య నిప్పులు పెట్టి సెగ కాచుకుంటోంది. ఆనాడు అక్కడ జరిగిన దృశ్యమంతా తమ సెల్‌ఫోన్‌లో చిత్రీకరించిన అధికారులు పెట్రోలు చల్లిన దృశ్యం వరకు మాత్రమే మీడియాకు రిలీజ్ చేయడంతో అది విస్తృతంగా వైరల్ అయ్యింది. అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో మొత్తం 55 చెంచు ఆదివాసీ కుటుంబాలున్నాయి. అందులో భూమి లేని 23 కుటుంబాలు దాదాపు 70 ఎకరాల భూమిని 2001 నుంచి సాగు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఒక ఆదివాసీ రైతు చెమట కక్కే శరీరాన్ని హూనం చేసుకొని రోజుల తరబడి గుబురైన పొదలు, చెట్లు, ముళ్లకంపలు నరికి వేసి భూమిని చదును చేసి వ్యవసాయానికి అనుగుణంగా చేస్తాడు. ఇదంతా రహస్యంగా జరిగే పనికాదు. బహిరంగంగానే జరుగుతుంది. ఈ ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు ఏనాడు ఏ అధికారి ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. ప్రభుత్వం ఆనాడే అడ్డుపడితే అప్పుడే ఆగిపోయే వారంకదా అని ఆదివాసీలు వాపోతున్నారు. అప్పుడు అడవిలో అన్నలు అండగా ఉన్నారు మాకు. కనుక సాహసం చేయని అధికారులు ఇప్పుడు అనాథలమయ్యాక దాడులు చేస్తున్నారని గుర్తు చేసుకుంటున్నారు. అన్నలుంటే అధికారులు మా పొలాలలో కాలు మోపేవారా? అని ప్రశ్నిస్తున్నారు. 2015 నుంచి అమలుపరుస్తున్న హరితహారం కార్యక్రమం ఆదివాసీల జీవించే హక్కుకు విఘాతం కలిగిస్తోంది. హరితహారం కార్యక్రమం రోడ్డు సరిహద్దు స్థలాలలో, నదులు, కాలువల వద్దున బీడు గుట్టలలో సంస్థాగత ఆవరణలో, మత సంబంధ స్థలాలలో, నివాస కాలనీలలో, ఉమ్మడి ఖాళీ స్థలాలలో, పార్కులలో మాత్రమే మొక్కలు నాటాలని సూచిస్తోంది. ఆదివాసి పోడు వ్యవసాయ భూములలో చెట్లునాటాలని ఎక్కడా లేదు. అటవీ అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతున్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆగస్టు 9న పోడుభూముల సమస్యను త్వరలో పరిష్కరిస్తానని ప్రకటించిన రోజునే నాగర్ కర్నూలు జిల్లా, అమ్రాబాద్ మండలం సార్లపల్లి గ్రామానికి చెందిన అయిదుగురు ఆదివాసీ చెంచులు రాములు, పెద్దయ్య, సైదులు, మాసయ్య, అంజయ్యలు అడవిలోకి వెళ్లి ఆత్మహత్యాయత్నం చేశారు. సమయానికి వచ్చిన ప్రజలు వారిని కాపాడగలిగారు. తాత, ముత్తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న రామలేటి పెంట సర్వే నెంబరు 1459/ 19/ 1లోని రెండెకరాలకు రెవెన్యూ అధికారులు హక్కు పత్రాలిచ్చినప్పటికీ అటవీ శాఖ అధికారులు అడ్డుపడుతూ దౌర్జన్యం చేస్తున్నారని, ఆవాసాలను కూల్చి వేస్తున్నారని సూసైడ్ నోట్‌లో తెలిపారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న ఆదివాసీలను జైలుపాలు చేస్తున్నారని కలత చెందారు. ఏదైనా నిర్దేశిత భూమి అటవీభూమిగా ప్రకటించాలంటే అధికారులు ఒక పద్ధతి పాటించాలి. తొలుత ఆ భూమికి సంబంధించిన వివరాలను ప్రకటించాలి. సదరు భూమిపైన ఎవరైనా పూర్వంనుంచే హక్కుదారుడు ఉంటే విచారణ జరిపి అతని వాదనలు విని సామరస్యపూర్వకంగా పరిష్కరించాలి. ఆదివాసీలకు సంబంధించిన అంశాలపై మానవతాదృక్పథంతో వ్యవహరించాలి. సాధారణంగా ఆదివాసీ రైతు ఆ 'సారెడు' భూమిని తన కుటుంబాన్ని పోషించడం కోసం సాగు చేస్తున్నాడని గ్రహించాలి. ఏ పరిశ్రమనో స్థాపించడానికి కాదు. ఆ భూమికి పాసుపుస్తకం కూడా ఏళ్ల తరబడి సాగు చేస్తున్నా కాని అందని పరిస్థితి ఉంది ఆ భూమికి రైతుబంధు రావడం కాని, బ్యాంకులు రుణాలు మంజూరు చేయడం కాని జరగదు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వాలు పూనుకోవాలి. సాగు చేసుకుంటున్న వారికి పట్టాలివ్వాలి. ఈ చెంచుజాతి అంతరించి పోకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రపంచంలోని అన్ని జాతులలో జనాభా పెరిగిపోతుండగా చెంచుల జనాభా మాత్రం ఏటేటా తగ్గిపోతున్నది. దానికి కారణం దుర్భరమైన అనారోగ్యం, దారిద్ర్యం, అవిద్య, అజ్ఞానం. వర్షాకాలం ఆరంభమయ్యే సమయంలో వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల మలేరియా, డయేరియా, తదితర వ్యాధులు విజృంభించి వందలాది మంది అసువులు బాయటం ఏటా ఇక్కడ సర్వసాధారణం. ఈ ఎండాకాలం మార్చిలో నల్లమల అడవికి మంటలు అంటుకుని కాలిపోతున్నప్పుడు ఆ మంటల్లో చిక్కుకుని మల్లాపూర్ పెంటకు చెందిన నలుగురు ఆదివాసులు మరణించారు. వారికి ఇప్పటివరకు ఎలాంటి ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతకు పూర్వమే ఇదే గ్రామానికి చెందిన ఎనిమిదేళ్ల శ్రావణి అనే బాలిక అడవిలో తప్పిపోయింది. ఇప్పటివరకు ఆ అమ్మాయి ఆచూకి ప్రభుత్వం కనుగొనలేదు. కాని ఆదివాసులు ఎక్కడ భూములు సాగు చేసుకుంటున్నా ఆ విషయం మాత్రం అధికారులు ఆలస్యంగా నైనా సరే కనుక్కుంటున్నారు. అస్తిత్వపు అంచుల్లో కొట్టుమిట్టాడుతున్న ఈ తెగ కాలగర్భంలో కరిగిపోకుండా కాపాడుకోవాల్సింది పోయి, బతకడానికి దున్నుకుంటున్న భూమిని అధికారులు మీకు యాజమాన్యపు హక్కు పత్రాలు లేవనే నెపంతో స్వాధీనపరుచుకోవడం అత్యంత అమానుషం. సంప్రదాయ ఆదివాసీ విశ్వాసాల ప్రకారం వీళ్లు దేనిని యాచించరు. భద్రపరుచుకోలేరు. తమ పూర్వీకుల కాలం నుంచి ఇక్కడే నివసిస్తున్నాం, అటవీ భూములు సాగు చేసుకుంటున్నాం. ఇక ఆధారాలెందుకు? అనే పూర్వీకుల సంస్కృతితోనే నేటితరం యువ ఆదివాసీలు కూడా ఉంటున్నారు. రాతపూతలు మాకెందుకు అనే భావనకు, రాతపూర్వక ఆధారాలు లేకపోతే కుదరదంటున్న ఆధునిక రాజ్యవ్యవస్థకు మధ్య ఘర్షణ జరుగుతుంది. పరిష్కారం మాత్రం రాజ్యం చేతుల్లోనే ఉంది. ఈ అభయారణ్యంలోని పులుల సంరక్షణ కోసం ప్రభుత్వం చూపే తపనలో అణువంతైనా అమాయకపు మనుషులపైన చూపెడితే ఒక మానవ తెగను కాపాడుకున్నవాళ్లమవుతాం. కానీ రాజ్యానికి వీరి మనుగడకన్నా కార్పొరేట్ శక్తుల లాభాలు ముఖ్యం.

## 'నిన్ను చూస్తూ నిలబడ్డ జనం ఎప్పుడో చనిపోయారు ' రమ్య '....

మగ వెదవలు
రాజ్యామేలుతున్న చోట
ఆడ పుట్టుక ఒక నేరం తల్లి

చూపులో , మనసులో ఆలోచనలు మారనంతకాలం
ఆడపిల్ల ఎవరైనా సరే
దుర్మార్గులు చేతిలో దాడులు తప్పవు తల్లి

ఇప్పుడు నిన్ను చూస్తూ
కన్నీరు కార్చేవాళ్ళు
ఏ బిడ్డకు ఆపద వచ్చిన స్పందిస్తే
ఈ చట్టాలు చేసే అవసరమే ఉండదు కదా తల్లి

అమ్మా రమ్య ...

మన పిల్లపై కాదు కదా అని
ప్రజలు చూస్తున్నచోట
సమాజం ఎప్పుడో చనిపోయింది రమ్య

**( గుంటూరు లో బిటెక్ విద్యార్థిని రమ్య హత్యకు నివాళిగా )**

**తంగిరాల. సోని**
**96766 09 234**

## నేను ఓటరుని

అందరికి తెలిసేలా
ఒక్క రూపాయి ఇచ్చి
ఎవరికి తెలియకుండా
వంద రూపాయిలు లాక్కొనే
వ్యవస్థను చూసి
నాకెందుకులే అనుకునే ఓటరుని

పథకాల పబ్బం గడుపుకుంటూ
ఉపాధి లేకపోయినా
పూట గడిస్తే చాలులే
పండుగ అనుకునే సాధారణ ఓటరుని
సబ్సిడీలు లేక
పంట చేతికి రాకపోయినా
ఏడాదికొకసారి వేసే నగదుని చూసి
మురిసిపోయే రైతు ఓటరుని
బాధ్యతలను నెత్తినేసుకుని
రావాల్సిన బకాయిలు ఇవ్వకున్న
హక్కులను కాలరాస్తూ
ఉద్యమాలను పరిహసిస్తున్న
జీతం సకాలంలో వస్తే చాలులే
అనుకునే ఉద్యోగ ఓటరుని
పని లేక పరేషాన్ అవుతున్న
రేషన్‌లో ఇచ్చే నిత్యవసరాలతో
సర్దుకుపోతున్న శ్రామిక ఓటరుని
చదువుకు తగ్గ ఉద్యోగం లేకపోయిన
నాయకుల గుప్పించిన హామీలకు
కళ్ళల్లో వత్తులేసుకుని
చకోర పక్షిలా నిరీక్షిస్తూ
కన్నవారికి భారమవుతున్న
విద్యార్థి ఓటరుని
ఆశల పల్లకీ మోస్తూ
ఉచిత హామీలకు బానిసవుతూ
నాలాంటి ఓటరు ఉన్నంతవరకు
కొత్త 'వి'నాయకులు
పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉంటారు.

# కృష్ణాజలాల్లో భావోద్వేగాల నిప్పులు !

ఉభయ తెలుగురాష్ట్రాల మధ్య సాగునీటి సమస్యల పరిష్కారానికి మధ్యవర్తిత్వం శ్రేయస్కరమని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)ఎన్‌వి రమణ సూచించారు. కృష్ణానదీ జలాల పంపకంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేసిన కేసు విచారణ సందర్భంగా సీజేఐ ఆ హితవు చెప్పారు. అయితే ఆంధ్రపాలకులు మధ్యవర్తిత్వాన్ని ఆమోదించలేదు. దరిమిలా సంభవిస్తున్న సంఘటనలు పరిశీలిస్తే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ లోతుగా ఆలోచించి ఆ సూచన చేశారనిపిస్తోంది. ఇటీవల తెలంగాణ ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధర్ అసంబద్ధ, చట్టవిరుద్ధమైన అంశాలు గుదిగుచ్చి ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకంగా కృష్ణాబోర్డుకు ఒకటికి రెండు లేఖలు రాశారు. ఈ నేపథ్యంలోనే ఉస్మానియా విశ్వవిద్యాలయం జేఏసీ పేరిట రౌండ్‌టేబుల్ సమావేశంలో కొందరు వక్తల ప్రసంగాలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయి. 1969 ఉద్యమంలో పాల్గొన్న వారితో పాటు విశ్రాంత ఇంజనీర్లు పలువురు ఆ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొనడం గమనార్హం. లక్ష మందితో వెళ్లి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను పగులగొడతామని వారు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమైనా చట్టాలను గౌరవించి ఉంటే ఇలాంటి ప్రకటనలు ఉండేవి కావేమో! అటు తెలంగాణ ప్రజలు, ఇటు ఆంధ్రులలో ఇలా భావోద్వేగాలు పెచ్చరిల్లితే ముందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు సంభవిస్తాయోనని భయమేస్తోంది. రెచ్చగొట్టే ధోరణులను ఉభయ రాష్ట్రాల్లోని అన్ని రాజకీయపార్టీలు మొక్కదశలోనే తుంచివేయకపోతే మానైన తర్వాత వంగడం కష్టతరమవుతుంది. ఎంతటి క్లిష్ట సమస్యనైనా చట్టపరిధిలో చర్చల ద్వారా పరిష్కరించేందుకు సిద్ధం కావాలి. లేదా న్యాయపరంగా వెళ్లాలి. ఆ ధోరణి తెలంగాణ ప్రభుత్వంలో కన్పించడం లేదు. కాబట్టే కొందరు జేఏసీల పేరిట యుద్ధప్రకటన చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌తోనే కాకుండా కేంద్ర జలవనరుల శాఖతో కూడా పరిహాసం ఆడుతోంది. గత అక్టోబర్‌లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్ణయాల మేరకు నదీబోర్డుల పరిధి నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అందులోని అంశాలపై భిన్నాభిప్రాయాలు ఉంటే మార్పుల కోసం కేంద్ర జలవనరుల శాఖకు నివేదించవచ్చు. కేంద్రప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ఆంధ్రప్రదేశ్‌కూ సంపూర్ణ సమ్మతిగా లేదు. దానిని సవరించాలని కేంద్ర జలవనరుల శాఖను కోరనున్నట్లు ప్రకటించింది. తెలంగాణకు ఆ నోటిఫికేషన్ పూర్తిగా ఇష్టం లేకపోతే న్యాయస్థానాల తలుపు తట్టవచ్చు. ఈ దేశ రాజ్యాంగాన్ని గౌరవించేవారు, చట్టబద్ధంగా వ్యవహరించేవారు ఎవరైనా ఇదే చేస్తారు. అయితే తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్‌పై ఇంతవరకు ఔను, కాదు అని చెప్పకుండా అటు కేంద్రంతో ఇటు ఆంధ్రప్రదేశ్‌తో బ్లేడ్‌బ్యాచ్ తరహా పద్ధతి అవలంబిస్తోంది. నోటిఫికేషన్ అమలుకు సన్నాహాలు చేసేందుకు బోర్డులు సమన్వయకమిటీ సమావేశం ఏర్పాటు చేస్తే ముందుగా బోర్డుల పూర్తిస్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని కోరింది. తీరా ఆ సమావేశం ఏర్పాటు చేస్తే వెసులుబాటు లేదని బహిష్కరించింది. బోర్డు అధికారులు ఉసూరుమంటూ తూతూ మంత్రంగా సమావేశం నిర్వహించి నోటిఫికేషన్ అమలు వరకే తమ బాధ్యతని, మార్పులుచేర్పుల విషయాన్ని కేంద్ర జలవనరుల శాఖకు నివేదించాలని చెప్పి వెళ్లారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తదుపరి కృష్ణాబోర్డు ఏర్పాటు చేసిన తర్వాత ఆ బోర్డు వర్కింగ్ మాన్యువల్ ఖరారు చేసింది. ఇన్నాళ్లూ ఈ మాన్యువల్‌నే ఇరు రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. ఒకవేళ ఇప్పటివరకు అమలులో ఉన్న విధానం మార్పు చేయించదలచితే చట్టబద్ధంగా తదనుగుణమైన చర్యల ద్వారా జరగాలి. కానీ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల మూడు నాలుగు సందర్భాల్లో వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధంగా ఉంది. శ్రీశైలంలో ఎండిడియల్‌కు కిందుగా నీళ్లు ఉన్నా విద్యుదుత్పత్తి చేసింది. అనవసరంగా నీళ్లు సముద్రం పాలవుతున్నాయని తెలంగాణ ప్రభుత్వానికి కృష్ణాబోర్డు మూడు లేఖలు రాసింది. అయినా శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతలలో విద్యుదుత్పత్తిని తెలంగాణ నిలిపివేయలేదని, గత ఏడాది 73 శాతం విద్యుదుత్పత్తి చేసిందని రాజ్యసభలో సంబంధిత మంత్రి వెల్లడించారు. అదేవిధంగా ఆ మధ్య తెలంగాణ ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధర్ బోర్డుకు ఒక లేఖ రాస్తూ కృష్ణానదీ జలాలను చెరిసగం పంపకం చేయాలని కోరారు. ఒకవైపు విద్యుదుత్పత్తి నిలిపివేయాలని బోర్డు మూడు లేఖలు రాసినా దాని ఉనికినే బేఖాతరు చేస్తూ అదే సమయంలో దాని సమావేశాలను ఏదో ఒక సాకుతో బహిష్కరిస్తూ, మరోవైపు కృష్ణాజలాలను చెరిసగం పంచాలని అదే బోర్డును కోరడంలో ఔచిత్యం ఏమిటో ముఖ్యమంత్రి కెసిఆర్‌కే తెలియాలి. తెలంగాణ ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధర్ తాజాగా బోర్డుకు మరో 15 పేజీల లేఖ రాశారు. ఈ లేఖ సారాంశమేమంటే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్‌తో పాటు మల్యాల (హంద్రీ%--%నీవా), ముచ్చుమర్రి, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి నీటి విడుదల నిలిపివేయాలని కోరారు. ఆ రెండిటికి అనుమతులు లేవని కారణం చెప్పారు. వాస్తవంలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ఎస్కేప్ ఛానల్‌కు అనుమతులు ఉన్నాయి. తెలంగాణ ఇంజనీర్ ఇన్ చీఫ్ లేవనెత్తిన ఈ అసంబద్ధ వాదనకు కేంద్రప్రభుత్వం తను జారీచేసిన నోటిఫికేషన్‌లో నారుబోసి నీళ్లు పోసింది. నోటిఫికేషన్ రెండవ షెడ్యూల్ లో (బోర్డు అధీనంలో ఉండే ప్రాజెక్టుల లిస్ట్) అవసరం లేకున్నా గోదావరి బేసిన్ నుంచి కృష్ణ బేసిన్ వరకు, కృష్ణ బేసిన్ నుంచి పెన్నా బేసిన్ వరకు గల కాలువలు, రెగ్యులేటర్లను చేర్చడంతో 11వ షెడ్యూల్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులపై తెలంగాణ అభ్యంతరం లేవనెత్తింది. అదే లేఖలో కెసి కెనాల్ గురించి పాత ఒప్పందాలన్నీ కెలికి తుదకు బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 39.90 టియంసిలు కేటాయింపులను మురళీధర్ అంగీకరించారు. అయితే అది ఉమ్మడిరాష్ట్రంలో తమకు జరిగిన అన్యాయమంటూ చిత్రీకరించారు. కెసి కెనాల్‌కు బచావత్ ట్రిబ్యునల్ చేసిన కేటాయింపులను రద్దు చేయాలని బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర విభజన చట్టం లోని సెక్షన్ 89 మేరకు తమ ఫిర్యాదును ఆ ట్రిబ్యునల్ సీరియస్‌గా పరిశీలిస్తోందని ఆయన చెప్పారు. ఇక్కడ తెలంగాణ ఇంజనీర్ ఇన్ చీఫ్ వాదన మొండిగా, అసంబద్ధంగా ఉంది. ఎందుకని? రాష్ట్ర విభజన జరిగిన నాటికి పంపకం కాని జలాలు ఏవైనా ఉంటే ప్రాజెక్టుల వారీగా పంపకం చేయాలని, నీటి ఎద్దడి రోజుల్లో ప్రొటోకాల్ నిర్ణయించాలని మాత్రమే సెక్షన్ 89 చెప్పడం గమనార్హం. బచావత్ ట్రిబ్యునల్ చేసిన కేటాయింపులు వినియోగంలో ఉంటే తిరిగి పంపకం చేయాలని ఆ సెక్షన్‌లో లేదు. ఈ అంశం సదరు ఇంజనీర్ ఇన్ చీఫ్‌కు తెలియదని కాదు. ఈ వివాదాన్ని కృష్ణాబోర్డు గానీ కేంద్రప్రభుత్వం గానీ తుదకు సుప్రీంకోర్టు గానీ పరిష్కరించ లేవని కేవలం ట్రిబ్యునల్స్ మాత్రమే అందుకు అర్హత కలిగి ఉన్నాయని తెలంగాణ ఇంజనీర్ ఇన్ చీఫ్‌కు తెలుసు. ముఖ్యమంత్రి కెసిఆర్ రెచ్చగొట్టే భావోద్వేగాల ప్రసంగాల కొనసాగింపే ఆ లేఖ అని చెప్పక తప్పదు. అంతవరకైతే ఫర్వాలేదు. రాష్ట్ర విభజన చట్టం 11వ షెడ్యూల్‌లో ఉన్న ప్రాజెక్టులకు చట్టపరంగా రక్షణ ఉంది. వాటిని వేరుగా నోటిఫికేషన్‌లో కేంద్రం చేర్చి ఉంటే 'అనుమతి' అనే వివాదం తలెత్తేది కాదు. ఈ పథకాలను కూడా ఒకే గాటన కట్టి అనుమతులు లేవని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. దాన్ని ఆధారం చేసుకుని హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ అనుమతులు లేవని వీటికి నీటి విడుదల నిలుపుదల చేయాలని తెలంగాణ ఇంజనీర్ ఇన్ చీఫ్ వాదించారు. అదే సమయంలో ఈ లేఖ తమకూ ఉరితాడు అవుతుందనేది ఆ విజ్ఞుడికి తెలియదని భావించలేం. రాష్ట్ర విభజన చట్టం 11వ షెడ్యూల్‌లో తెలంగాణకు చెందిన నెట్టెంపాడు, కల్వకుర్తి (25 నుంచి 40 టిఎంసిలకు పెంచారు) ఉన్నాయి. వీటితో పాటు ఎస్ఎల్‌బిసి, ఎలిమినేటి మాధవరెడ్డి, భక్త రామదాసు పథకాలకు అనుమతులు లేవని కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌కు అన్వయించిన సూత్రం తమకూ అన్వయింపబడుతుందనే భావన తెలంగాణకు లేదని భావించలేం. వాస్తవంలో అనుమతులు లేవు అనే సమస్య 11వ షెడ్యూల్ లోని ప్రాజెక్టులకు, అవి ఆంధ్రప్రదేశ్‌కు చెందినా, తెలంగాణకు చెందినా%--%తలెత్తదు. పైగా అనుమతులు లేని ప్రాజెక్టులకు ఆరునెలల లోపు అనుమతి పొందాలనే నిబంధన నోటిఫికేషన్‌లో ఉన్నా అది ఆచరణ సాధ్యం కాదని తెలంగాణతో పాటు కేంద్రప్రభుత్వానికీ తెలుసు. కానీ తెలంగాణ ప్రభుత్వం అసంబద్ధంగా, చట్టవిరుద్ధంగా బోర్డుకు లేఖలు రాస్తూ తెలంగాణలోని ఒక సెక్షన్ ప్రజలను రెచ్చగొడుతున్నదంటే అందుకు రాష్ట్రంలో క్రమేణా ఉద్ధృతమవుతున్న ఆంతరంగిక సమస్యలు కారణం కావచ్చు. ఎవరైనా సరే నీళ్లతో పెట్టుకుంటే నిప్పుతో చెలగాటమాడినట్లే.



# మున్సిపాలిటీ నుండి అగ్రిమెంట్లు, తీర్మానాలు లేకుండానే అనేక వార్డుల్లో రోడ్లు: మున్సిపల్ చైర్ పర్సన్


**అగ్రిమెంట్ చేసిన 15 రోజుల్లోనే రోడ్డు వేయడం ఎలా సాధ్యం**

**ముందు వేసిన రోడ్డుకు తర్వాత అగ్రిమెంట్ ఎలా తీసుకుంటారు**

**కాంట్రాక్టర్ లేకుండా కౌన్సిలర్ సొంతంగా రోడ్డు వేయడం ఏంటి**

**ఆదిభట్ల మున్సిపాలిటీ లో మున్సిపల్ కమిషనర్ అక్రమాలకు పాల్పడుతున్నారు**

**మున్సిపల్ చైర్మన్ కొత్త హార్దిక గౌడ్**



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18 ప్రజా పాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ఆదిభట్ల మున్సిపాలిటీ లో మంగళవారం మున్సిపల్ చైర్మన్ కొత్త హార్దిక గౌడ్ విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ " ఎనిమిదో వార్డులో స్మశానానికి వెళ్ళే దారిలో రోడ్డు ముందే వేసి తర్వాత అగ్రిమెంట్ తీర్మానాలు చేయడం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీల్లో అధికారులు లంచాలకు ఆశపడుతూ మొదట కాంట్రాక్టు తీసుకున్న రవీందర్ అనే వ్యక్తి పనులు ప్రారంభించి కొద్ది వరకు పనులు చేసిన తర్వాత ఏవో కుంటి సాకులు చూపుతూ అతనికి కాంట్రాక్టు రద్దు చేశారు. తిరిగి వారికి అనుకూలంగా ఉన్న వ్యక్తి రవీందర్ రెడ్డికి కాంట్రాక్ట్ అప్పజెప్పడం జరిగిందని, దీనివల్ల మొదటి కాంట్రాక్టర్ వేసిన కొటేషన్ కు, రెండవ కాంట్రాక్టర్కు వేసిన కొటేషన్ చాలా తేడా ఉందని అందువల్ల మున్సిపాలిటీ దాదాపు 8 లక్షల రూపాయల పైగా నష్టపోయిందని ఆరోపించారు. ఐదవ వార్డు రోడ్డు పనుల్లో కూడా గందరగోళం జరిగిందని అన్నారు. ఎందుకంటే రోడ్డు నిర్మాణం జరుగుతున్న దశలో అక్కడ ఉన్న కాంట్రాక్టర్ ను పంపించి వేసి, ఆ వార్డు కౌన్సిలర్ స్వయంగా నిర్మాణం చేపట్టడం మరియు ఆ రోడ్డు పనులకు ఎలాంటి అగ్రిమెంట్లు గాని తీర్మానాలు గాని లేకపోవడం తన ఆశ్చర్యానికి గురి చేస్తుందని అన్నారు. ఎందుకంటే జాయింట్ కలెక్టర్ ప్రతిక్ జెన్ గత నెల 27 తారీకు మున్సిపాలిటీ సమావేశానికి వచ్చినప్పుడు, ఆ వార్డు కౌన్సిలర్ జాయింట్ కలెక్టర్కు డ్రైనేజీ రోడ్డు సమస్య గురించి పనులు మొదలు పెట్టవలసిందిగా కోరడం జరిగింది. అయితే జాయింట్ కలెక్టర్ వచ్చి కేవలం 15 రోజులు గడుస్తున్న నేపథ్యంలో ఆ వార్డులో రోడ్డు పనులు పూర్తయ్యాయి. ఇది ఎలా సాధ్యం అని తాను ఏ వీరాంజనేయులు ప్రశ్నించగా అతను తన సొంత నిధులతో రోడ్డు చేయించుకున్నాడని, దీనికి ఎలాంటి అగ్రిమెంట్ గాని తీర్మానం గాని మున్సిపాలిటీ నుండి అనుమతి పొందలేదని అన్నారు. అలాంటప్పుడు ఆ రోడ్డు పనులకు మేము ఎట్టి పరిస్థితిలో నిధులు మంజూరు చేయడం జరగదని అధికారి సమాధానమిచ్చారు. మున్సిపల్ చైర్మన్ అయిన తన వార్డులో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలకు రోడ్డు పనులకు తీర్మానం జరిగి ఇప్పటికి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కానీ కమిషనర్ పనులు జరగకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషనర్ పూర్తిగా ఎమ్మెల్యే కనుసన్నల్లో పనిచేస్తుందని, ఆదిభట్ల మున్సిపాలిటీ లో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని అన్నారు. అయితే ఈ ప్రెస్ మీట్ జరుగుతున్న సమయంలో కాంట్రాక్టు పనులకు సంబంధించి పలు విషయాలపై ఏ ఈ ఆంజనేయుని ప్రశ్నించగా కొన్నిటికి సమాధానం చెప్పి, వీటికి సంబంధించిన పత్రాలు తెస్తామని చెప్పి ఫోన్ స్విచాఫ్ చేసి ఆఫీస్ నుండి వెళ్లిపోవడం జరిగింది. అయితే ఈ అక్రమాలపై తాము మానవ హక్కుల కమిషన్ను కూడా ఆశించడం జరిగిందని, కమిషన్ వాళ్ళు సెప్టెంబర్ 15వ తేదీన పూర్తి విచారణ జరుపుతామని తెలిపారని చైర్పర్సన్ అన్నారు. మున్సిపాలిటీలో 6 జిమ్స్ అనుమతులు లేకుండా కొత్తగా ఏర్పాటు చేశరాని తెలిపారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అనేక అక్రమాలకు పూర్తి కారణం కమిషనర్ అని తెలిపారు. దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ అక్రమాలను నిలుపుదల చేయాలని పత్రికా ముఖంగా కోరారు.



## భారతీయ జనతా పార్టీ కార్యకర్తల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

కోరుట్ల, ఆగష్టు 18 (ప్రజాపాలన ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ కోరుట్ల నియోజకవర్గం మరియు కోరుట్ల పట్టణ ఆధ్వర్యంలో కోరుట్ల మున్సిపాలిటీ ముట్టడి కార్యక్రమాన్ని ప్రజాస్వామ్య బద్ధంగా చేస్తూ ఉంటే ఈ ప్రభుత్వం కార్యకర్తలను నిన్న రాత్రి మూడు గంటల నుండి ఇబ్రహీంపట్నం ,మల్లాపూర్ ,మెట్పల్లి, కోరుట్ల మరియు గ్రామాల నుండి కార్యకర్తలను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్కు తరలించడం చాలా దారుణం సారంగాపూర్ మండల్ పోలీస్ స్టేషన్ కు మల్యాల పోలీస్ స్టేషన్ కు మేడిపల్లి పోలీస్ స్టేషన్ కు కార్యకర్తలను పంపించడం దారుణమని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు శాంతియుతంగా చేసే కార్యక్రమాలను ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ప్రోద్బలంతో కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా బిజేపి నాయకులు ఖండిచారు.

కోరుట్ల మున్సిపల్ ముట్టడి కార్యక్రమం డిమాండ్స్

1. కోరుట్ల పట్టణంలో వంద పడకల హాస్పిటల్ ను నిర్మిస్తానని మాట ఇచ్చారు వెంటనే హాస్పిటల్ నిర్మాణం చేపట్టాలి.
2. కోరుట్ల పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి పేదలకు అంద చేయాలి.
3. కోరుట్ల నియోజవర్గంలో దళితులు అందరికీ దళిత బంధు ఇవ్వాలి దళిత బందు రావాలంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి.
4. ఖాదీ బోర్డు ఆస్తులను నేతన్నలకు అప్పజెప్పి ఖాదీ బోర్డు చైర్మన్ కు ఎమ్మెల్యే గారు రాజీనామా చేయాలి, కోరుట్ల పట్టణంలోని రోడ్లన్నీ గుంతల మయం చేశారు వెంటనే రోడ్ లోని పునర్ నిర్మించాలి.
5. అరెస్ట్ చేసిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను బేషరతుగా వెంటనే విడుదల చేయాలి అని బిజేపి నాయకులు డిమాండ్ చేశారు.

## 700 బైక్ ర్యాలీ తో బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు




బాలాపూర్:ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి: బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో నీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రవిరాలలో దళితుల గిరిజనుల ఆత్మగౌరవ మహాసభకు తెలంగాణ టి పి సి సిఎనుముల రేవంత్ రెడ్డి కి స్వాగతం పలికబోతున్న వినాయక హిల్స్ నుండి ఫాడీషరీఫ్ వరకు 700 బైకులతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..... మువ్వన్నెల జెండా ఊపి ప్రారంభించిన నియోజకవర్గ యూత్ అధ్యక్షులు.. వచ్చే 2023 సం.లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించడానికి ప్రతి కార్యకర్తలు కంకణం కట్టుకొని ఉన్నారని, ప్రజల హృదయాల్లో కాంగ్రెస్ పార్టీ అలాగే ఉన్నదని ప్రజలు దాచుకున్న అభిమానంతో దళితులు గిరిజనులు కాంగ్రెస్ పార్టీని మళ్లీ గెలిపించడం ఖాయమని అన్నారు.

## బడులే నడవని కాలంలో హేతుబద్దీకరణా..?



బోనకల్లు ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి:కోవిడ్ కారణంగా 2020 మార్చి నుండిగత రెండు విద్యాసంవత్సరాల్లోపాఠశాలలు నడవటమే లేదు. విద్యార్థుల నమోదు పూర్తి స్థాయిలో జరగనేలేదు. సంక్షేమ హాస్టళ్ళు తెరవక పోవటంతో అనుబంధ పాఠశాలల్లో అడ్మిషన్లు లేనే లేవు. కొత్త జిల్లాల ప్రకారం ఉపాధ్యాయుల క్యాడర్ విభజన ఓ కొలిక్కి రానేలేదు. ఇంతటి అస్తవ్యస్త పరిస్థితుల్లో హడావుడిగా ఉపాధ్యాయ పోస్టుల రేషనలైజేషన్హేతుబద్దీకరణ చేయాల్సిన అవసరం విద్యాశాఖకు ఏమొచ్చిందో అంతుచిక్కడం లేదు. అంతర్జిల్లా బదిలీలు, సాధారణ బదిలీలు, పదోన్నతులు పాత జిల్లాల ప్రకారం చేస్తామని సాక్షాత్తూ ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో ప్రకటించినా షెడ్యూల్ విడుదల చేయకుండా నాలుగు నెలలపాటు తాత్సారం చేసిన విద్యాశాఖ రేషనలైజేషన్ పట్ల ఇంత శ్రద్ధ చూపడం ఆశ్చర్యంగా ఉంది. లోగడ రేషనలైజేషన్ చేసే సందర్భంలో ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం జరిపి చర్చించేవారు లేదా వ్రాతపూర్వకంగా అభిప్రాయాలను తీసుకునేవారు. వాటిని పరిగణనలోకి తీసుకుని ఉత్తర్వులు ఇచ్చేవారు. ఈసారి అటువంటిదేమీ లేకుండానే ఏక పక్షంగా జిఓను విడుదల చేశారు. ఇచ్చిన జిఓ నెం. 25 లోనూ అస్పష్టత ఉన్నది. 2019 -20 యుడైస్ ఆధారంగా అని కొన్నిచోట్ల 2020 - 21 యుడైస్ ఆధారంగా అని ఒక చోట పేర్కొన్నారు. 2020 - 21 యుడైస్ గణాంకాలు ఇంకా ఫైనల్ కానేలేదు. మరి వాటి ఆధారంగా రేషనలైజేషన్ ఎలా చేస్తారో అర్థం కాదు. అదనపు పోస్టుల సర్దుబాటు కొత్త జిల్లాల ప్రకారం చేసేటట్లైతే పూర్వపు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఒక జిల్లాలో పోస్టులు అదనంగా తేలి మరొక జిల్లాలో అవసరం పడితే ఎలా సర్దుబాటు చేస్తారు ఇటువంటి అనేక శేష ప్రశ్నల మధ్య రేషనలైజేషన్ ప్రక్రియను జరపటం అవసరమా అని ప్రశ్న.

## భౌతికంగా విద్యాసంస్థలు ప్రారంభించాలి




ఇబ్రహీంపట్నం ఆగస్టు 18 ప్రజాపాలన ప్రతినిధి: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భౌతికంగా విద్యాసంస్థలు ప్రారంభించాలని ఇబ్రహీంపట్నం అంబేద్కర్ విగ్రహం ముందు పుస్తకాలు చదువుతూ నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు పి. జగన్ మాట్లాడుతూ... కరోనా కారణంగా కారణంగా దాదాపు రెండు సంవత్సరాల నుండి విద్యాసంస్థలు మూసివేసిన పరిస్థితి ఉంది, కాబట్టి ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో భౌతికంగా విద్యాసంస్థలు ప్రారంభించాలి. అదేవిధంగా రేషనలైజేషన్ మూలంగా 4 వేల పాఠశాలలు మూసివేయడం వలన 7 వేల టీచర్ పోస్టులు గల్లంతు అవుతున్నాయి, కాబట్టి ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. విద్యాసంస్థలు మూసివేయడం వలన విద్యార్థుల చదువుపై గణనీయమైన ప్రభావం చూపింది. కొద్ది రోజులు మినహా మొత్తంగా డిజిటల్ విద్య ద్వారానే పాఠాలు ప్రసారం కావడం జరిగింది. డిజిటల్ విద్య ప్రసారానికి సంబంధించిన ఆన్లైన్ విద్య చాలామందికి అందుబాటులో లేకపోవడం... ఉన్నా వాడకంలో ఇబ్బంది,పాఠాలు అర్థం కాకపోవడం వంటి అనేక సమస్యలతో గత విద్యా సంవత్సరం ముగిసింది. దీని ద్వారా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు తీవ్రమైన అన్యాయం జరుగుతున్నది. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో భౌతికంగా విద్యాసంస్థలు ప్రారంభమైనాయి కానీ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వానికి ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ విద్యా సంస్థలు, విద్యార్థుల భవిష్యత్తు పైన లేదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రంలో బార్లు ,వైన్స్, షాపింగ్ మాల్స్, సినిమా హాల్లో మొదలగు అన్నింటికీ పరిమిషన్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు ఓపెన్ చేయడం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని,వీటన్నింటి కి పర్మిషన్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పాఠశాలలు తెరవాలని ఆయన డిమాండ్ చేశారు.. కాబట్టి ఇప్పటికైనా విద్యాసంస్థలు భౌతికంగా ప్రారంభించి విద్యారంగానికి అధిక బడ్జెట్ ను కేటాయించి తరగతి గదులు శానిటేషన్ మరియు ప్రతి ఒక్క విద్యార్థి మాస్కులు ప్రభుత్వం అందించాలని ప్రతి విద్యార్థికి వ్యాక్సిన్ వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం డివిజన్ ఉపాధ్యక్షుడు రాఘవేందర్, మండల అధ్యక్షుడు మద్దెల శ్రీకాంత్, మంచాల మండల అధ్యక్షుడు జే.పాండు, డివిజన్ నాయకులు ఉదయ్, తరంగ్, సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

## కీ.శే.మాడుగుల మాణిక్య సోమయాజులుకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



వికారాబాద్ బ్యూరో 18 ఆగస్ట్ ప్రజాపాలన :మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామానికి చెందిన మాడుగుల మాణిక్య సోమయాజులు ఇటీవల మరణించారు. బుధవారం వారి స్వగృహానికి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వెళ్ళి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం, ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని చెరువు కట్టపై సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్త అశోక్ గౌడ్, ఈసీ శేఖర్ మామ, అబ్దుల్లాపూర్ ధనుంజయ గౌడ్ ,శిగ వీర స్వామి గౌడ్, నిరంజన్ గౌడ్, రాములు గౌడ్, స్వామి గౌడ్, పీక బాల్రాజ్ గౌడ్, శ్రీశైలం గౌడ్ , రాము గౌడ్, కాటంరాజు, రాజు గౌడ్, శేకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు




బోనకల్లు ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి:బోనకల్ మండలంగ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలోని చెత్తచెదారం లేకుండామల్టిపర్పస్ సిబ్బంది చేత అనునిత్యం ఎత్తి వేయడం జరుగుతుంది అదేవిధంగా వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరి ఇళ్లలోని వారు మురికి నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు గ్రామాన్ని శుభ్రంగా ఉంచడంలో ప్రజల బాధ్యత కూడా అవసరమని సర్పంచ్ అన్నారు కరోనా కారణంగా గ్రామాన్ని శానిటేషన్ చేయడంలో గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ లు చాలా చురుకుగా పాల్గొంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్, మల్టీపర్పస్ వర్కర్లు పంచాయితీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## 15వ డివిజన్లో 29.70 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభోత్సవం



మేడిపల్లి, ఆగస్టు 18 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 15వ డివిజన్ విహారిక కాలనీలో స్థానిక కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ లతో కలిసి కార్మికశాఖ మంత్రివర్యుల చామకూర మల్లారెడ్డి మున్సిపల్ సాధారణ నిధులు రూ 29.70లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎంపల్ల అనంత్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బచ్చ రాజు, కార్పొరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



మేడిపల్లి, ఆగస్టు18 (ప్రజాపాలన ప్రతినిధి) :సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 371వ జయంతి వేడుకలను పురస్కరించుకొని నెర్థం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో చిలకానగర్ ఆదర్శ్ నగరాల్లో గల నోవా బెంక్విట్ హాల్ ముందు పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, దమ్మాయిగూడ మున్సిపల్ ఛైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాపన్న గౌడ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న సేన సభ్యులు గజ్జెల సత్యరాజ్ గౌడ్, బూత్కురి నవీన్ గౌడ్, రంగా భాస్కర్ గౌడ్,కొయ్యడ ప్రసాద్ గౌడ్, బీజేపీ నాయకులు మహంకాళి లక్ష్మణ్, బాలచందర్,రావుల బాలకృష్ణ గౌడ్, గోనె శ్రీకాంత్ ముదిరాజ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మధిర ప్రాంతప్రజల కు నష్టం చేస్తుంటే చూస్తూ ఊరుకోం: సిపిఐ రవి



మధిర ఆగష్టు 18, ప్రజావనర ప్రతినిధి:మధిరలో అత్యవసర సేవలందిస్తున్న 108 వాహనం ను ఎర్రుపాలెం కు తరలించినట్లుగా మార్పుట్టికి వచ్చిందని ఇది మధిర పట్ల ఇక్కడి ప్రజలపట్ల ప్రజాప్రతినిధులకు ఎంత భాధ్యత ఉందో అర్థమవుతుందని బెజవాడ రవి విమర్శించారు.ఒక ప్రాంతానికి అవసరం ఉంటే మీకు పలుకుబడి ఉంటే ఎర్రుపాలెం కు వేరొక వాహనాన్నిస్తే హర్షించేవారం.కానీ మధిరలోని 108 వాహనాన్ని గుట్టు చప్పుడు కాకుండా వేరొక వాహనాన్ని ఇవ్వకుండా ఎర్రుపాలెం కు తరలించడం మధిర ప్రాంతానికి అన్యాయం చేసినట్లుగా భావిస్తున్నాం. సిపిఐ ఆధ్వర్యంలో నామా నాగేశ్వరావు గారు ఇచ్చిన అంబులెన్సు ను వినియోగంలోకి తీసుకురావాలని ఎన్నిసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా దానిని వినియోగంలోకి తేవడం చేతకాని వాళ్ళు గత దశాబ్దకాలంగా ఈ ప్రాంత ప్రజలకు సేవలందిస్తున్న 108 వాహనాన్ని ఎరుపాలెం కు ఏ ప్రాతిపదికన తరలించారో ఇక్కడి ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే మధిరకు 108 వాహనాన్ని ఏర్పాటు చేయకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఇక్కడి ప్రజలను కలిసివచ్చే రాజకీయ పార్టీలను కలుపుకొని ఆందోళనలకు పిలుపునిస్తామని, మధిరకు ఈ ప్రాంత ప్రజలకు ఏవిధంగా నష్టం జరిగినా సిపిఐ చూస్తూ ఊరుకోదని అధికారులను హెచ్చరించారు.

## పీర్జాదిగూడ కార్పొరేషన్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా: మంత్రి మల్లారెడ్డి



మేడిపల్లి, ఆగష్టు 18 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతానని కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ లతో కలిసి మంత్రి మల్లారెడ్డి మున్సిపల్ సాధారణ నిధులు రూ 21.00లక్షల వ్యయంతో న్యూ శ్రీ రాం నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్. ఆంజనేయులు | పరిగి | 966410714 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి. దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టివిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## బీసీ జాగృతి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 371 వ జయంతి



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు18,ప్రజాపాలన : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 371 వ జయంతిని వేడుకలు మంచిర్యాల పట్టణంలో ని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకు న్నారు. పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలువేసి స్వీట్ లు పంచారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ తెలంగాణ జాగృతి అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ , కార్యదర్శి గుమ్ముల శ్రీనివాస్ లు మాట్లాడుతూ 1650 లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఖిలాస్ పూర్ గ్రామంలో సాధారణ సామాన్య గీతా కార్మికుడిగా జన్మించిన పాపన్న రజాకార్ల ఆగడాలను పసిగట్టి హక్కుల కోసం పోరాటం చేశారని అన్నారు. బహుజన రాజ్యాధికారం దిశగా ఉద్యమం ప్రారంభించి కుమ్మరి కమ్మరి చాకలి దూదేకుల కులాన్ని ఐక్యం చేసారని ,వారిని సైనికుల్లా మలుచుకుని రజాకార్ల ఆ స్థానాలపై తిరుగుబాటు చేసి 33 సంస్థానా లను స్వాధీనం చేసుకొని 30 సంవత్స రాలు ఏలినటువంటి గొప్ప పోరాట యోధుడని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని రిజర్వేషన్లు సాధనే లక్ష్యంగా బీసీ సమాజం పనిచేయాలని కోరారు. అలాగే ఆయన విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, నేటి తరానికి స్ఫూర్తి నింపుతుందని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సరైన గుర్తింపు ఇచ్చి ఆయన జయంతిని వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ అధ్యక్షులు మడుపు రామ్ ప్రకాష్ ,ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్, మెత్యాల సంతోష్, మంచర్ల సదానందం, తోకల మహేష్, పడాల శ్రీనివాస్, వైద్య భాస్కర్, కీర్తి రవి, గుమ్ముల శ్రీనివాస్, కమల్ గౌడ్, బొలిశెట్టి పోశన్న, బోనగిరి రాజిరెడ్డి , ప్రకాష్ గౌడ్, మధుకర్ గౌడ్, జీవన్ గౌడ్, బద్ది శీను తదితరులు పాల్గొన్నారు.

## మధిర రైల్వే స్టేషన్ నందు అన్ని రకాల ట్రైన్‌లకు టిక్కెట్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ



మధిర, ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి:భద్రాచలం రోడ్డు విజయవాడ ప్యాసింజర్ పునరుద్ధరణ చేయాలన రైల్వే స్టేషన్ ముందు నిరసన తెలియజేసి స్టేషన్ మాస్టర్ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి శీలం నరసింహారావు మండల కార్యదర్శి మంద సైదులు సిఐటియు జిల్లా నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వడ్రాణపు మధు మద్దాల ప్రభాకర్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాజీ ని వెంకట నరసయ్య ముచ్చు నాగేశ్వరరావు పేరు స్వామి తదితరులు పాల్గొన్నారు

## గౌడ సామాజిక వర్గం అభివృద్ధికి కృషి చేస్తాం

**వికారాబాద్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మల్లికార్జున్ గౌడ్**







వికారాబాద్ బ్యూరో 18 ఆగస్ట్ ప్రజాపాలన : గౌడ సామాజిక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు కు అహర్నిశలు కృషి చేస్తానని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మల్లికార్జున గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బిజెఆర్ కూడలి, నవాబ్ పేట్ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 371 జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడున్నర శతాబ్దాల క్రితం వరంగల్ జిల్లా ఖిలాషాపూర్ పూర్ గ్రామంలో 1650 ఆగస్టు 18న బలహీన వర్గం గౌడ కుటుంబంలో జన్మించాడని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ బహుజనుల రాజ్యాధికారం కోసం ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. రాజ్యాధికారం గురించి ఆలోచించడమే పాపంగా మారిన రోజుల్లో రాజ్యాధికార పీఠం అధిష్టించిన బహుజన సింహమని కొనియాడారు. వీరత్వంలో శివాజీకి ఏ మాత్రం తీసిపోని పాపన్నగౌడ్ అగ్రకుల దోపిడీ వ్యవస్థపై తిరుగుబాటు చేశారని ఉద్ఘాటించారు. అగ్ర కులాల గడీల కోటలపై దాడి చేసి సంపదను బహుజన పేదలకు పంచి పెట్టాడని వివరించారు. గడీలలో బందీగా మగ్గుతున్న అణగారిన కులాల పేదలను విడిపించడానికి చేసిన పోరాటాలు మరువలేనివని ప్రశంసించారు. బహుజన సమాజం అభివృద్ధి కొరకు అహర్నిశలు పరితపించేవాడని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా గౌడ సంఘం తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో కూడా పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కుల నాయకులతో కలిసి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,రాష్ట్ర యువజన గౌడ సంఘం అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, బందయ్య గౌడ్, శంకరయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపిటిసి మల్లేశం గౌడ్, సురేష్ గౌడ్, ప్రభు గౌడ్, అల్లిపూర్ తెల్ల బాల్ రాజ్ గౌడ్ , అక్నాపూర్ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్లోని పెండింగ్ పనులు పూర్తిచేయాలి

**- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**





వికారాబాద్ బ్యూరో 18 ఆగస్ట్ ప్రజా పాలన : మున్సిపల్ పరిధిలోని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ సూచించారు. బుధవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు అధికారులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో పట్టణ ప్రగతిలో భాగంగా శానిటేషన్, హరితహారం, అండర్ డ్రైనేజీ మొదలగు వాటిపై చర్చించారు. గతంలో ఎమ్మెల్యే సూచించిన పనులు ఎంతవరకు సఫలీకృతం అయ్యాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు.మున్సిపల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం తదుపరి జరుగాల్సిన పనులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, డిప్యూటీ ఈఈ రామ్ కిషన్, టిపిఓ శ్రీధర్, ఏఈ రాయుడు, టిపిఎస్ వేణు గోపాల్, అకౌంటెంట్ మాధురి, ఆర్ఓ శివ కుమార్, హెల్త్ ఇన్ స్పెక్టర్ యేసుదాస్, మెప్మా సెక్షన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్టర్ శ్యామ్‌కుమార్‌కు ఆర్థికసాయం



ఎర్రుపాలెం, ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలం. మీనా వోలు గ్రామం . వాసి ఫాస్టర్ శ్యామ్ కుమార్. కి ఇటీవల అనారోగ్యంతో ఉండటం చేత. వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు. ఖమ్మం పార్లమెంటరీ కో కన్వీనర్ దొంతమాల కిషోర్ కుమార్ . మండలం. మరియు. గూడూరు రమణారెడ్డి. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు. మండలం. ఎర్రుపాలెం మండల నాయకులు వేమిరెడ్డి మల్లారెడ్డి గారు. క్యాష్. అందజేసి. బాధితులను ఆదుకోవడంలో జరిగింది. ఈ కార్యక్రమంలో. ఎస్కే ఇస్మాయిల్. ఎస్కె సుభాని. ఇస్మాయిల్. తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ కన్వీనర్ గా కుంచం కృష్ణారావు



మధిర ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీఖమ్మం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన సమితి కన్వీనర్ గా మధిర కు చెందిన జిల్లా ఆర్యవైశ్య నాయకులు కుంచం కృష్ణారావు ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన సమితి వ్యవస్థాపక కన్వీనర్ మునగాల కాంతారావు నియామక పత్రాన్ని అందచేశారు ఈ సందర్భంగా కుంచం కృష్ణారావు మాట్లాడుతూ గతంలో నేను ఈ సాధన సమితి కి మండల కన్వీనర్ గా పనిచేసి ఆర్యవైశ్య కార్పొరేషన్ కొరకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రము లు మరియు రిలే నిరాహార దీక్ష లలో పాల్గొని పోరాటం చేసి ఉన్నాము త్వరలోనే జిల్లా మొత్తం మండల కమిటీలు మరియు పట్టణ కమిటీ లు పూర్తి చేసి ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధించుకోవడానికి జిల్లాలో ఉన్న ఆర్యవైశ్య నాయకులను మరియు పెద్దలను ఆర్య వైశ్యులు అందరిని సమావేశపరచి కార్యాచరణ రూపొందిస్తానని కుంచం కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు వీరి నియామకం పట్ల పలువురు ఆర్య వైశ్య ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు

## వందన హాస్పిటల్ ని సందర్శించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

మధిర, ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి: వందన హాస్పిటల్ ని జడ్పీ



చైర్మన్ లింగాల కమల్ రాజు సందర్శించారు. ఈ కార్యక్రమంలో రోగులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అయితే ఎక్కువగా ఎర్రుపాలెం మండలం నుంచి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ తో బాధపడుతున్న వారిని కలిశారు.డాక్టర్ అనిల్ మాట్లాడుతూ ఎక్కువగా ఎరుపాలెం మండలం నుంచి ఎక్కువ కేసులు వస్తున్నాయని చెప్పారు.ఎక్కువగా డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు ఎర్రుపాలెం ఎస్సీ కాలనీ లోనే ఉ న్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చావా రామకృష్ణ,మెడికల్ ఆఫీసర్లు,వైద్య బృందం పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం లో పర్యటించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



ఎర్రుపాలెం ఆగష్టు 18, ప్రజాపాలన ప్రతినిధి: ఎరుపాలెంమొదటిగా ఎర్రుపాలెం మండల కేంద్రం నుండి జ్వరంతో ఉన్న పలువురిని మధిర హాస్పటల్లో పరామర్శించి డాక్టర్లకు మంచి చికిత్స అందజేయాలని సూచించారుఅనంతరం ఎర్రుపాలెం మండల కేంద్రంలోని జ్వరం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో తిరిగి పరిసరాలను పరిశీలించి నీటి తొట్టి లు గుంతలను, పరిశీలించి నీరు ఎక్కడ నిల్వ ఉండే విధంగా చూడాలని, అధికారులను ప్రజల కు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి ఉ న్నతాధికారులు ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పి పరిసరాల పరిశు భ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలని తగు చర్యలను వెంటనే తీసుకోవాలని అని సూచించారుఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డియంహెచ్ఓ, డాక్టర్లు, ఏఎన్ఎంలు, ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అందరికీ ఉచిత టీకా ఇవ్వాలి..ఉపాధి కల్పించాలి...



నరేంద్రమోడీ ప్రభుత్వం రెండవసారి ఏర్పడ్డాక కార్పొరేట్ శక్తుల్ని పెంచడమే లక్ష్యంగా సరళీకరణ విధానాల అమలును వేగవంతం చేసింది. మరోవైపు మత విభజనను పెంచే చర్యలు వేగవంతం చేసింది. రెండవ విడత కరోనా మహమ్మారిని అరికట్టడంలో వైఫల్యం చెంది తమ సొంత మధ్యతరగతి మద్దతుదారుల్లో సైతం నిరసనను ఎదుర్కొనవలసి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లో ఆదిత్యనాథ్ ప్రభుత్వం కరోనా వ్యాధి నివారణలో విఫలమైన తీరు గంగానదీ ప్రవాహంలో శవాల రూపంలో బహిర్గతం అయింది. ఏడు మాసాల్లో ఎన్నికలు ఎదుర్కోవలసిన ఉత్తరప్రదేశ్ లో బిజెపి ప్రభుత్వం మతోన్మాద చర్యలతో ప్రజలను తప్పుదారి పట్టించడానికి పూనుకుంటోంది.. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్యం, సెక్యులరిజం అంశాలతోపాటు హిందూత్వను, సరళీకరణ, ప్రయివేటీకరణను ఎదిరిస్తూ సెప్టెంబర్ మాసంలో ఆందోళనకు పార్టీ కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పార్టీ కేంద్ర కమిటీ సమావేశాలు ఆగష్టు 6,7,8 తేదీల్లో జరిగాయి. దేశ రాజకీయ పరిణామాలను కమిటీ విశ్లేషించింది. నరేంద్రమోడీ ప్రభుత్వం రెండవసారి ఏర్పడ్డాక దూకుడు పెంచింది. కార్పొరేట్ శక్తుల్ని పెంచడమే లక్ష్యంగా సరళీకరణ విధానాల అమలును వేగవంతం చేసింది. మరోవైపు మత విభజనను పెంచే చర్యలు వేగవంతం చేసింది. అయితే ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఎదురుదెబ్బ తిన్నది. బెంగాల్, తమిళనాడు, కేరళ ఎన్నికల్లో ఓటమి చవిచూస్తే, ఒక్క అస్సాం లోనే కొద్దిపాటి మార్జిన్‌తో అధికారంలోకి వచ్చింది. ఉత్తరాఖండ్, కర్నాటక రాష్ట్రాల్లో బిజెపి పాలనలో అంతరంగిక సమస్యలను ఎదుర్కొన్నది. ఫలితంగా ముఖ్య మంత్రుల్ని మార్చింది. రెండవ విడత కరోనా మహమ్మారిని అరికట్టడంలో వైఫల్యం చెంది తమ సొంత మధ్యతరగతి మద్దతుదారుల్లో సైతం నిరసనను ఎదుర్కొనవలసి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లో ఆదిత్యనాథ్ ప్రభుత్వం కరోనా వ్యాధి నివారణలో విఫలమైన తీరు గంగానదీ ప్రవాహంలో శవాల రూపంలో బహిర్గతం అయింది. ఏడు మాసాల్లో ఎన్నికలు ఎదుర్కోవలసిన ఉత్తరప్రదేశ్ లో బిజెపి ప్రభుత్వం మతోన్మాద చర్యలతో ప్రజలను తప్పుదారి పట్టించడానికి పూనుకుంటోంది. జనాభా విధానం, లవ్ జీహాద్ చట్టం తదితరాల ద్వారా మత విభజన రెచ్చగొట్టే చర్యలు చేపట్టింది. అయితే ఈ కాలంలో రైతాంగ ఉద్యమాలు, కార్మికుల పోరాటాలు బలోపేతం అయ్యాయి. బిజెపి కి వ్యతిరేకంగా పార్లమెంటులో ప్రతిపక్షాల మధ్య సఖ్యత మరింత బలపడింది. వైఎస్సార్‌సిపి, టిడిపి దీనికి దూరంగా వున్నాయి. మన రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న బిజెపి కి వీరెందుకు వంత పాడుతున్నారో ప్రజలకు వివరణ ఇచ్చుకోవాలి. ఈ నేపథ్యంలో ప్రజా సమస్యలపై ఐక్య ఉద్యమాల ప్రాధాన్యత పెరిగింది. ప్రజాస్వామ్యం, సెక్యులరిజం అంశాలతోపాటు హిందూత్వను, సరళీకరణ, ప్రయివేటీకరణను ఎదిరిస్తూ సెప్టెంబర్ మాసంలో ఆందోళనకు పార్టీ కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది. సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభించి పదిహేను రోజులపాటు రాష్ట్రం లోని అన్ని శాఖలు ప్రభుత్వ కార్యాలయాల ముందు సభలు, సమావేశాలు జరిపి ఆందోళన చేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.

(1) అందరికీ ఉచిత టీకా ఇవ్వడానికి వీలుగా వ్యాక్సినేషన్ వనరులన్నింటిని దేశీయంగానూ, విదేశాల నుండి సేకరించి తక్షణం అందించాలి. కోవిడ్‌తో మరణించినవారికి సముచితమైన నష్టపరిహారం అందించాలి. ప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్య వ్యవస్థను విస్తృతపరచాలి.

(2) ఇన్‌కమ్ ట్యాక్స్ పరిధిలో లేని ప్రతి కుటుంబానికి నెలకు రూ.7,500 అందించాలి.

(3) కేరళలో మాదిరిగా అవసరమైన అందరికీ నిత్యావసర వస్తువులతో రోజువారీ భత్యం అందించాలి.

(4) అధిక ధరలను అదుపు చేయడానికి పెట్రోలు ఉత్పత్తుల మీద కేంద్రం విధించిన ఎక్సైజ్ డ్యూటీలు, సర్‌ఛార్జీలు వెంటనే ఉపసంహరించుకోవాలి.

(5) రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి. రైతు ఖర్చులో 50 శాతం మిగులు ఉండేలా గిట్టుబాటు ధరలు అందించడానికి వీలుగా చట్టం తేవాలి.

(6) ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రయివేటీకరణ ఆపాలి. ఇప్పటికే చేసిన వాటిని ప్రభుత్వ రంగంలోకి పునరుద్ధరించాలి.

(7) లేబర్ కోడ్ చట్ట సవరణలు రద్దు చేయాలి. సమ్మె హక్కు, వేతనాల సంప్రదింపుల హక్కు లాంటి కార్మిక హక్కుల్ని పునరుద్ధరించాలి.

(8) యం.ఎస్.ఎన్.ఇ.ల మనుగడకు అప్పులిచ్చే దాని స్థానంలో ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలి.

(9) గ్రామీణ ఉపాధిహామీ పథకం 200 రోజులకు విస్తరింపజేయాలి. వేతనాలు రెట్టింపు చేయాలి.

(10) గ్రామీణ ఉపాధి హామీ పథకం లాంటి పథకాన్ని పట్టణాల్లో కూడా అమలు చేయాలి.

(11) ప్రభుత్వ రంగ పెట్టుబడులు పెంచి ఆర్థిక పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలి. మౌలిక సదుపాయాల నిర్మాణాలు చేపట్టడం ద్వారా ఉపాధి అవకాశాలు కలిగించాలి. ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న పోస్టులు నింపాలి.

(12) వ్యాక్సినేషన్ అందించడంలో విద్యా రంగంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులకు ప్రాధాన్యతనిచ్చి వెంటనే విద్యా సంస్థలు ప్రారంభించాలి.

(13) పెగాసస్ స్పైవేర్ వినియోగంపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో జుడిషియల్ ఎంక్వయిరీ కమిటీ నియమించి వెంటనే వాస్తవాలు వెలుగులోకి తేవాలి.

(14) రాఫెల్ ఒప్పందాలపై ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలి. ఇంతకు ముందు చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసి కొత్త ఒప్పందాన్ని నివారించాలి.

(15) ఉపా చట్టం కింద, బీమా కోరెగావ్ కేసులోనూ, సిఎఎ వ్యతిరేక ఆందోళనల్లోనూ అరెస్టు చేయబడిన రాజకీయ ఖైదీలందరినీ వెంటనే విడుదల చేయాలి. దేశద్రోహ చట్టాలు, ఎన్ఎస్ఏ లాంటి సంస్థల్ని వినియోగించి పౌర హక్కుల్ని హరించే చర్యలకు స్వస్తి చెప్పాలి. ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే అక్రమ ఆరోపణలతో అరెస్టు చేయబడిన మీడియా ప్రతినిధులను విడుదల చేయాలి. జమ్మూ కాశ్మీర్‌లో రాజకీయ కారణాలతో అరెస్టు చేయబడిన వారందరినీ వెంటనే విడుదల చేయాలి.

నేపథ్యం

దేశమంతటా ఆగష్టు 15న 75వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నాం. ఎంతో మంది దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించారు. కార్మికులు, రైతులు పోరాడారు. ఝాన్సీ లక్ష్మీబాయి, టిప్పుసుల్తాన్ వంటివారు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి నేలకొరిగారు. చిట్టగాంగ్ ఆయుధాగారంపై దాడి కేసులో గణేష్ ఘోష్ లాంటి విప్లవకారులను 14 సంవత్సరాల పాటు అండమాన్ జైలులో పెట్టి కఠిన శిక్షలు అమలు చేశారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ లాంటి వీరులను ఉరికంబాలెక్కించారు. అల్లూరి సీతారామరాజును కాల్చి చంపారు. బ్రిటీష వాళ్ళ దోపిడీ, జమిందారులు, భూస్వాముల దోపిడీ పోవాలని పోరాటంలో ఎందరో అసువులు బాశారు. వారందరికీ శ్రద్ధాంజలి ఘటించే సందర్భం ఆగష్టు 15. తెల్లవారితే స్వాతంత్ర్య దినోత్సవం అనగా దేశ ప్రధాని స్వతంత్ర దినోత్సవాన్ని వదిలి ఆగష్టు 14వ తేదీని "విభజన విషాద స్మృతి దినం" పాటించాలని ప్రభుత్వ నిర్ణయంగా ప్రకటించారు. అఖండ భారతదేశం అన్న ఆర్ఎస్ఎస్ సైద్ధాంతికాంశాన్ని ప్రధానమంత్రి ముందుకు తెచ్చారు. 1947 ఆగష్టు 15న అర్ధరాత్రి బ్రిటీష్ పాలన నుండి భారత్ స్వేచ్ఛ పొందింది. లౌకిక రాజ్యంగా, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అమలులోకి వచ్చింది. వివిధ జాతులు, మతాలు, ఆచారాలు, సాంప్రదాయాలతో ఎంతో వైవిధ్యం కలిగిన భారత దేశానికి కొత్త రాజ్యాంగం వచ్చింది. మత సహనం విధానంగా మన కాళ్ళ మీద మనం నిలబడే ఆర్థిక వ్యవస్థ రూపొందించుకోవాలని చర్యలు చేపట్టబడ్డాయి. కానీ ఇప్పుడు లౌకిక ప్రజాస్వామ్యానికి, ఫెడరల్ వ్యవస్థకు, సామాజిక న్యాయానికి, ఆర్థిక స్వావలంబనకు బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తోంది. ఈ నేపథ్యంలోనే సెప్టెంబర్ మాసంలో ప్రజా సమస్యలపై ఉద్యమాన్ని చేపట్టాలని పార్టీ కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది.

రాష్ట్రంలో ప్రజా సమస్యలు

రాష్ట్రంలో ఐదారు ముఖ్యమైన సమస్యలు ప్రజల్ని వేధిస్తున్నాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పునరావాసం అందక రైతాంగం ఆందోళనల్లో ఉన్నారు. విశాఖ ఉక్కును అమ్ముతామన్న కేంద్ర ఉన్మాదపు నిర్ణయంపై ప్రతిఘటన జరుగుతోంది. విద్యారంగంలో సంస్కరణల పేరిట ప్రాథమిక పాఠశాలలను మూడు ముక్కలు చేసి విద్యాభివృద్ధికి గండికొడుతున్నారు. ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు జరగలేదు. కడప ఉక్కు, రాయలసీమ, ఉత్తరాంధ్ర వెనకబడ్డ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు పెండింగులో ఉన్నాయి. వీటికి తోడు విద్యా, వైద్య సంస్థలు, రైల్వే జోన్‌లు ప్రజల మదిలో ప్రధాన సమస్యలుగా మిగిలిపోయాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలు భర్తీ చేయకుండా ప్రకటించిన జాబ్ క్యాలెండర్ యువతలో ఆందోళన రేపింది. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రానికి రాజధాని వివాదంలో పడింది. మన రాష్ట్రంలో రైతుల పంటలకు ధరలు లేవు. అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాల సవరణకు ఉద్దేశించిన అడ్వయిజరీ కౌన్సిల్ 15 సంవత్సరాలు గడుస్తున్నా నియమించలేదు. ఈ సమస్యలను కూడా జోడించి ఈ ఆందోళన సాగించాలి.

బిజెపి కి వంత రాష్ట్రానికి చేటు

అధికార వైసిపి, ప్రతిపక్ష తెలుగుదేశం, కొత్తగా ఏర్పడ్డ జనసేన కేంద్ర బిజెపిని బలపర్చడంతో మన రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం జరుగుతోంది. బిజెపి ప్రజల్లో మత చిచ్చు రెచ్చగొట్టే ప్రయత్నంలో ఉన్నది. మతాన్ని బట్టి సంక్షేమ పథకాలు అందించాలన్న మొండి వాదన ముందుకు తెస్తోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ ఉద్యమం బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై ఎక్కుబెట్టాలి. రాష్ట్ర సమస్యలను కూడా జోడించి పోరాడాలి.

సమాఖ్య స్ఫూర్తికి చిచ్చు

రాష్ట్రాల హక్కులు, పన్నుల ఆదాయాల్లో రాష్ట్రాలకు వాటాలు, కొత్త రైతు చట్టాలు, విద్యుత్ రంగంలో ప్రయివేటీకరణ, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ తదితర అంశాలు ప్రాంతీయ పార్టీల మనుగడకు సవాళ్ళుగా మారాయి. కనుక నరేంద్ర మోడీ ప్రభుత్వం మన రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర ఆటంకం కలిగిస్తోంది. కలిసొచ్చే వారందరినీ ఆహ్వానించి సెప్టెంబర్ ఆందోళనను విజయవంతం చేయాలని సిపిఐ(యం) పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేస్తున్నది.

## టాటా స్టీల్ కు విశాఖ ఉక్కు

ముంబై, ఆగస్టు 18, :దేశీయ ఉక్కు దిగ్గజం టాటా స్టీల్ ప్రభుత్వ యాజమాన్యంలోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) ను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతోందని కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(అఖా) మరియు మేనేజింగ్ డైరెక్టర్ టివి నరేంద్రన్ వెల్లడించారు. ఖీఎఔఒ, స్టీల్ మంత్రిత్వ శాఖ కింద, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖపట్నంలో 7.3 మిలియన్ టన్నుల ప్లాంట్‌ను కొనేందుకు టాటా స్టీల్ ఆసక్తిగా ఉంది.రాష్ట్రానికే తలమానికంగా ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని వందశాతం ప్రైవేటీకరణ చేస్తామని ఇప్పటికే కేంద్రం ప్రకటించగా.. ఈ క్రమంలోనే విక్రయించే దిశగా మరో కీలక ముందడుగు పడినట్టు కనిపిస్తోంది. టాటా స్టీల్ ఆసక్తిగా ఉందని, వైజాగ్ స్టీల్ ఫ్యాక్టరీ అమ్మకం విషయంలో క్లారిటీగా ఉన్న కేంద్రం.. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ఏ క్షణానైనా అమ్మేందుకు సిద్ధంగా ఉంది. ఏడాదికి 7.3 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉన్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ దేశంలో ఏర్పాటైన మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్. విశాఖ ఉక్కు–ఆంధ్రుల హక్కు నినాదంతో దశాబ్దాల కిందటే రాష్ట్రంలో ఉద్యమాలు చేసి సాధించుకున్న ఈ ప్లాంట్‌ను ప్రైవేటు సంస్థలకు విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసేసుకుంది.రాష్ట్రంలోని ఈ విశాఖ ఉక్కు నుంచి 100 శాతం పెట్టుబడుల ఉపసంహరణకు.. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కేబినెట్ కమిటీలో చర్చ జరిగింది. ఈ ఏడాది జనవరి 27వ తేదీన ఈ మేరకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చేసింది కేంద్రం. వందశాతం పెట్టుబడులను ఉపసంహరించుకోనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన చేసింది. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తి కనబర్చిన టీవీ నరేంద్రన్.. భౌగోళికంగా దక్షిణాదిన.. తీర ప్రాంతం కావడం, నాణ్యమైన ఉక్కును ఉత్పత్తి చేస్తోండటం, 22వేల ఎకరాల్లో విస్తరించి ఉండడాన్ని ప్రధాన కారణాలుగా చెబుతుంది. వనరుల వల్ల వైజాగ్ స్టీల్ ఫ్యాక్టరీని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు చెప్పారు.తీరప్రాంతంలో ఉన్న ఈ స్టీల్ ప్లాంట్ వల్ల లభాలు బాగా వస్తాయని, టాటా భావిస్తోంది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సమీపంలోనే గంగవరం ఓడరేవు ఉండగా.. ఉక్కును ఉత్పత్తి చేయడానికి అవసరమైన ముడిసరుకులను తెప్పించుకోవడం కూడా ఈజీగా ఉంటుందనేది వారి అభిప్రాయం. అదే సమయంలో ఇక్కడ తయారైన స్టీల్‌ను ఎగుమతి చేయడానికీ పోర్ట్ ఉపయోగపడుతుందని టీవీ నరేంద్రన్ చెబుతున్నారు. దక్షిణ, తూర్పు ఆసియా దేశాల మార్కెట్లకు ఉక్కును రవాణా చేయడానికి సౌకర్యవంతంగా ఉంటుందని భావిస్తున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌తో పాటు ఒడిశాలోని నీలాంచల్ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్‌ను కూడా టేకోవర్ చేయాలని భావిస్తున్నారు టీవీ నరేంద్రన్.

# బంగారు బాతు గుడ్డు



"సారూ ఇలా రోజుకో ప్రభుత్వ సంస్థను అమ్మేస్తుంటే మనకొచ్చే ఆదాయం తగ్గిపోతుంది సారూ. బంగారు బాతు గుడ్డులా వాటి నుండి మనకు పన్నుల రూపంలో వచ్చే ఆదాయం తగ్గిపోతుంది. అదీగాక ప్రతి సందర్భంలోనూ ఆ ప్రభుత్వ సంస్థలే మనల్ని ఆదుకుంటున్నరు సార్. ఆప్‌కో సంఝానా బహుత్ ముష్కిల్ హై సాబ్!!"

"అరే, ముష్కిల్ గురించి మాతో మాట్లాడుతారా, అధికారంలోకి రావడం ఎంత కష్టమో తెలుసా? ఎలాగో వచ్చాం. మన దోస్తులు ఎంత మంది సహాయం చేస్తే ఇక్కడ కూచున్నాం చెప్పండి. అందుకే వాళ్ళ రుణం తీర్చుకోవాలె".

''బి.ఎస్.ఎన్.ఎల్, విమాన సంస్థలు, పెట్రోలు సంస్థలు, బీమా, ఉక్కు, బ్యాంకులు ఇలా ఒక్కొక్కటీ అమ్మేస్తే మనకు మిగిలేదేముంటుంది సారూ. ఇప్పటికే ప్రజలందరూ మనల్ని తిడుతున్నారు. ఒక పక్క రైతుల పోరాటం తొమ్మిది నెల్లు అయిపోయింది. మొండిగా ఉన్నారని మీ పైన నిందలొస్తున్నారు".

"అరే భారు, నిందల్కి భయపడదు మా జోడీ. రైతుల్ మాకీ భయపెడ్తార్? తమాషా మాటల్ మాకు చెప్పొద్దు"

"తమాషా మాటలు కాదు సారూ. సోషల్ మీడియాలో మిమ్మల్ని తిట్టని తిట్టు లేదు. ఇది అంత మంచిది కాదని చరిత్ర చెబుతోంది"

"అరే, ఇతిహాస్ గురించి మాకు చెప్పొద్దు, అది మార్చడానికే మేమొచ్చాం. ఇక సోషల్ మీడియాలో మనకంటే, మన మనుషులకంటే తెలిసినోళ్ళు ఎవరున్నారు చెప్పు. అవన్నీ వాళ్ళు చూసుకుంటారు. వదిలేయండి. చరిత్రను వేరే రూపంలో చూపడంలో వాళ్ళు దిట్టలు. పరమ మేధావులు వాళ్ళు".

"సామాన్య ప్రజల్లో, ఉద్యోగుల్లో మీపైన వ్యతిరేకత బాగా పెరుగుతోంది సారూ"

"పెరగనీ భారు పెరగనీ...."

"పెరుగుట విరుగుట కొరకే అని కూడా ఉంది సారూ"

"అరే తుమ్‌కో కైసే సంఝానా"

''ఇక మీ ఇష్టం, మళ్ళీ చెప్పలేదనకూడదు"

''నహీ బోలేంగే, అరే భారు నిజంగా మంచి కథ గుర్తు చేసినావ్... అన్ని గుడ్లూ ఒకేసారి అమ్మేస్తాం... ఏ హమారా దోస్తోంకో ఏక్ నజరానా..... నిజం మా స్నేహితులకు ఇదో బహుమతి.... అచ్ఛీ తోఫా...."

ఒక నెల లోపల అన్ని సంస్థలనూ అమ్మేస్తారు జోడీలు. విత్త మంత్రి జానకమ్మ వచ్చీ రాని అర్థశాస్త్ర మాటలతో బిల్లులు ప్రవేశ పెడుతుంటుంది. అది పూర్తి వినకుండానే సభలో మీకు ఆమోదమేనా అని అడగడం అల్లర్ల మధ్య ఆమోదం పొందింది అనడం జరిగిపోయాయి.

ఎన్నికల వేడి. జోడీలు కండువాలు కప్పుకొని, మంచి ఖరీదైన అద్దాలు పెట్టుకొని, గాజు కళ్ళలాంటి కళ్ళతో మొహంలో ఎటువంటి ఫీలింగూ కనబడకుండా దేశమంతా ప్రచారం మొదలెడతారు. విమానాలు, హెలికాప్టర్లలో దేశం మొత్తం చుట్టేస్తారు. ఎక్కడ చూసినా పలుచగా జనం. ఇది కాదని తమ మనుషులనే నింపేస్తారు సభల నిండా. మొత్తం మీడియా ఎప్పటిలాగానే మళ్ళీ జోడీదే అధికారం అని రాస్తే, బోల్తా కొట్టనున్న జోడీలు అని ఇంకొన్ని పత్రికలు రాస్తాయి.

ఫలితాల రోజు వస్తుంది. ఎటూ మొదట తాము గెలిచినవే అదీ అతి తక్కువ మెజారిటీతో, చూపిస్తారు. తరువాత ఒక్కొక్కటీ ఇతర పక్షాలకు, అనూహ్యంగా అరుణ సోదరులకూ సీట్లొస్తుంటాయి. ఇది చూసి జోడీలు కంగారు పడతారు.

''ఏ క్యా హై జోడీజీ, ఐసా హువా.....?"

"అదే చూస్తున్నా సీనియర్ జోడీజీ.... మన మిత్రుడు జుంబానీ, జంబానీ కూడా ఫోన్ చేయడంలేదు. సర్వేలనీ మన వైపే ఉన్నాయి. వాటికిచ్చిన డబ్బులూ వృధా పాయె. ఏ కైసా హువా జోడీజీ..."

ఇంతలో అంతకు ముందు మంచి మాటలు చెప్పిన శ్రేయోభిలాషి ఇద్దరికీ టీ తెస్తాడు. 'నేను చెప్పినప్పుడు వినలేదు సారూ...' అన్నాడు పెద్ద జోడీజీ చెవిలో.

"టీ ఎందుకు చేదుగా ఉంది" ఇద్దరూ ఒకేసారి అంటారు.

"ఈ ఎన్నికల ఫలితాలు వచ్చేటప్పుడు అలాగే అంటారని నాకు తెలుసు సాబ్. మధ్యాహ్నానికి పుల్కా, బాతు గుడ్డు ఆమ్లెట్ చేయమంటారా సాబ్?"

''బాతు గుడ్డా.... ఎప్పుడో చెప్పినట్టున్నావ్ కదా, యాదొస్తోంది"

"చెప్పినాను సారూ. మీరు వినలేదు. ఇంక బాతు గుడ్ల వ్యాపారం పెట్టుకోండి, మీకు బాగుంటుంది"

"ఏ భారు ఇది నిజం కాదు, కల.... నాకిప్పుడు మెలకువ వస్తుంది చూడు, నా కలవరింతలు విని నా మొహం మీద నీళ్ళు చల్లుతారు చూడు"

"లేదు సాబ్ ఇది నిజం, మీరు మెలకువ లోనే ఉన్నారు. కాస్త చేయి గిల్లుత చూడండి" అని గిల్లుతాడు.

''నాకేమీ కాలేదే? ఇది కలే చెప్పానుగా"

"మీ తోలు కాస్త మందం అందుకే నొప్పి తెలియడం లేదు. ప్రజలకు బాగా తెలిసినట్టుంది"

"నిజమా? అవునేమో!! ఈపాటికే మన ఇంటి ముందు నిండుగా కార్లు రావాలే?"

"ఇంకెక్కడి కార్లు సారూ. పెట్రోలు, డీజిలు రెండు వందలకు దగ్గరగా ఉంది. చెబితే విన్నారా రోజుకో బాతు గుడ్డు కోయండని, ఇటు ప్రజలూ, అటు ఇద్దరు మిత్రులూ దూరమయ్యారు"

''బంగారు బాతుగుడ్డు కథ మరొక్కసారి చెప్పు వింటా"

''ఎన్నిసార్లు విన్నా మీకర్థం కాదులెండి..."

# 'లవ్ స్టోరీ' థియేట్రికల్ రిలీజ్ డేట్ ఫిక్స్..!




యువసామ్రాట్ అక్కినేని నాగ చైతన్య – సాయి పల్లవి హీరోహీరోయిన్లుగా తెరకెక్కిన చిత్రం "లవ్ స్టోరీ". ఫీల్ గుడ్ చిత్రాల దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. సమ్మర్ లో రిలీజ్ కావల్సిన ఈ చిత్రం కరోనా సెకండ్ వేవ్ నేపథ్యంలో వాయిదా పడింది. అప్పటి నుంచి రేవంత్ – మౌనికల ప్రేమ కథను తెరపై చూసేందుకు ఆడియెన్స్ వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లు తిరిగి ఓపెన్ అవడంతో ఈ సినిమా విడుదల తేదీని ఖరారు చేసారు. వినాయక చవితి కానుకగా సెప్టెంబర్ 10న ఈ చిత్రాన్ని థియేటర్ లలో రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు."లవ్ స్టోరీ" రిలీజ్ డేట్ అనౌన్సమెంట్ సందర్భంగా మేకర్స్ ఓ బ్యూటిఫుల్ పోస్టర్ ని విడుదల చేశారు. ఇందులో నాగచైతన్య – సాయి పల్లవి ఇద్దరూ ఉల్లాసంగా ఒకరి చేతులు ఒకరు పట్టుకుని పరుగెత్తుతూ కనిపిస్తున్నారు. కాగా పాండమిక్ సెకండ్ వేవ్ తర్వాత థియేటర్ లలో విడుదలవుతున్న ప్రెస్టీజియస్ మూవీ "లవ్ స్టోరి" కావడం విశేషం. సెప్టెంబర్ 10న ఈ మూవీ థియేటర్ రిలీజ్ కు రావడం అటు ఎగ్జిబిషన్ సెక్టార్ లోనూ ఉత్సాహం నింపబోతోంది. ఇప్పటికే విడుదలైన లవ్ స్టోరీ ప్రచార చిత్రాలు – పాటలు అనూహ్య స్పందన తెచ్చుకున్నాయి. ముఖ్యంగా యూట్యూబ్ వ్యూస్ లో 'సారంగ దరియా' సాంగ్ ఆల్ టైమ్ రికార్డులు తిరగరాసింది. 'హే పిల్లా' 'నీ చిత్రం చూసి..' పాటలు కూడా మ్యూజిక్ లవర్స్ ను విశేషంగా ఆకట్టుకొని.. మిలియన్ల కొద్దీ వ్యూస్ సంపాదించాయి. లవ్ స్టోరీ మ్యూజికల్ గా హిట్ అవడంతో సినిమా మీద మరిన్ని అంచనాలు పెరిగాయి. దర్శకుడు శేఖర్ కమ్ముల చూపించబోయే ప్లెజంట్ – ఎమోషనల్ ప్రేమ కథకు ఈ పాటలు అదనపు ఆకర్షణ కానున్నాయని తెలుస్తోంది.'లవ్ స్టోరీ' చిత్రాన్ని సోనాలి నారంగ్ సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పీ – అమిగోస్ క్రియేషన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. కె నారాయణదాస్ నారంగ్ – పి. రామ్మోహన్ రావు నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి పవన్ సి.హెచ్ సంగీతం సమకూర్చారు. విజయ్ సి.కుమార్ సినిమాటోగ్రఫీ అందించగా.. మార్తాండ్ కె.వెంకటేష్ ఎడిటింగ్ వర్క్ చేశారు. ఈ చిత్రంలో రాజీవ్ కనకాల – ఈశ్వరీ రావు – దేవయాని తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు.

## క్రిష్ - వైష్ణవ్ సినిమా టైటిల్ అండ్ ఫస్ట్ లుక్ అప్డేట్..!




మెగా సెన్సేషన్ పంజా వైష్ణవ్ తేజ్ తన ఫస్ట్ సినిమా 'ఉప్పెన' తో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకుని వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఈ క్రమంలో జెట్ స్పీడ్ లో అద్భుతమైన క్వాలిటీతో సినిమాలు రూపొందించే క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తన రెండో మూవీ చేసే అవకాశం అందుకున్నాడు. సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి రాసిన నవల ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. ఇదొక అద్భుతమైన అడ్వెంచర్ చిత్రమని మేకర్స్ చెబుతున్నారు. ఇందులో వైష్ణవ్ సరసన రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్ గా నటించింది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. అక్టోబర్ 8న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు ఇటీవలే చిత్ర నిర్మాతలు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ మొదలు పెడుతున్న మేకర్స్.. తాజాగా ఓ చిన్న వీడియో విడుదల చేస్తూ సినిమా టైటిల్ అండ్ ఫస్ట్ లుక్ అప్డేట్ ఇచ్చారు. ఆగస్టు 20న ఉదయం 10:15 గంటలకు విడుదల టైటిల్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ వీడియో కొద్ది మంది అడవిలో నడుచుకుంటూ వెళ్లడం కనిపిస్తోంది. ఇది ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో సెట్ చేయబడిన కథ అని తెలుస్తోంది. సినిమాటోగ్రాఫర్ జ్ఞాన శేఖర్ చిత్రీకరించిన విజువల్స్ చాలా ఆహ్లాదకరంగా కనిపిస్తున్నాయి. దీనికి మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి అందించిన నేపథ్య సంగీతం ఆకట్టుకుంటుంది. కీరవాణి పాటలు – %దీ+వీ% మరియు జ్ఞాన శేఖర్ కెమెరా పనితనం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవబోతున్నాయని ఈ వీడియో హింట్ ఇస్తోంది. బిబో శ్రీనివాస్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సాయిబాబు జాగర్లమూడి మరియు రాజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి శ్రవణ్ కటికనేని ఎడిటింగ్ వర్క్ చేస్తుండగా.. రాజ్ కుమార్ గిబ్సన్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర వివరాలు ఈ నెల 20న వెల్లడికానున్నాయి.

## ఇంగ్లండ్ టూర్ లో విరుష్క జంట షాడో ఎవరు?



అనుష్క శర్మ – విరాట్ కోహ్లీ జంట ప్రపంచవ్యాప్తంగా అసాధారణ ఫాలోయింగ్ ను ఆస్వాధిస్తున్నారు. అభిమానులు నిరంతరం ఈ జంటతో ఫోటోలు దిగేందుకు ఆసక్తిగా ఉంటారు. అయితే ప్రతిసారీ ఇది ఒకేలా ఉండదు. ఫ్యాన్స్ తో కొన్ని సమస్యలు ఉంటాయి. అందువల్ల వారికి రక్షణ కూడా అవసరం. ఈ పవర్ ఫుల్ కపుల్ ముంబైలో ఉన్నప్పుడు లేదా విదేశాలలో అడుగుపెట్టినప్పుడల్లా వారికి పూర్తి భద్రత అవసరం. గతంలో అనుష్క బాడీగార్డ్ ప్రకాష్ సింగ్ (సోను) ఆమెను ఎల్లప్పుడూ కాపాడుతూ ఉండేవారు. ఇప్పుడు అతను జంటను కలిసి చూసుకుంటున్నాడు. అతడే ఒక సైన్యం అన్నంత భరోసా ఈ జంటకు ఇటీవల కలిగింది. కానీ బహిరంగ ప్రదర్శనల సమయంలో అనుష్క – విరాట్ భద్రత ఒక సవాల్ లాంటిది. దానిని సమర్థంగా నిర్వహించేందుకు సోను ఎంత సంపాదిస్తాడు? అన్నది ఇంతకముందే వెల్లడైంది. సుమారు రూ .1.2 కోట్ల వార్షిక వేతనం ఈ జంట చెల్లిస్తుందని నివేదికలు సూచించాయి. అంతే కాకుండా సోనూ ముంబైలోనే అత్యధిక పారితోషికం పొందిన ప్రముఖుల అంగరక్షకులలో ఒకరిగా ఉన్నారు. సోను అనుష్క తో చాలా సంవత్సరాలుగా సెక్యూరిటీగా ఉన్నాడు. అనుష్క అతన్ని ఒక కుటుంబ సభ్యుడిగా ట్రీట్ చేస్తుంది. ఇక ఆ ఇద్దరూ జీరో చిత్రీకరణ సమయంలో కలిసి ఉన్న ఫోటోలు ఇంటర్నెట్ లో వైరల్ అయ్యాయి. ఇందులో అనుష్క స్వయంగా సోనూ పుట్టినరోజు వేడుకలు జరిపే ఫోటోలు ఉన్నాయి. ప్రస్తుతం అనుష్క కుటుంబం యూకేలో ఉన్నారు. విరాట్ ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ ఆడడంలో బిజీగా ఉన్నాడు. నిన్న కోహ్లీ నేతృత్వంలోని టీమిండియా ఇంగ్లండ్ పై లార్డ్స్ మైదానంలో భారీ విజయం సాధించింది. టీమిండియా 151 పరుగుల తేడాతో విజయం సాధించి ఐదు మ్యాచ్ ల టెస్టు సిరీస్ లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. అనుష్క- విరాట్ విదేశాలలో ఉన్నప్పటి ఫోటోల బంచ్ ఇప్పటికే వైరల్ అయ్యింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. అనుష్క చివరిసారిగా జీరో సినిమాలో షారూఖ్ ఖాన్ – కత్రినా కైఫ్ లతో కలిసి కనిపించింది. గత రెండు సంవత్సరాలుగా సినిమాల్లో కనిపించకపోయినా.. నిర్మాణ సంస్థ స్ట్రీమింగ్ నెట్ వర్క్ ల కోసం కంటెంట్ ను తయారు చేసే పనిలో బిజీగా ఉన్నారు.




## "ఆదిపురుష్" షూట్ పై లేటెస్ట్ అప్డేట్.!

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న పలు భారీ బడ్జెట్ పాన్ ఇండియన్ చిత్రాల్లో డైరెక్ట్ హిందీ చిత్రం "ఆదిపురుష్" కూడా ఒకటి. భారీ అంచనాలు నెలకొల్పుకున్న ఈ చిత్రాన్ని దర్శకుడు ఓంరౌత్ తెరకెక్కిస్తున్నాడు. అయితే ఈ చిత్రాన్ని అనౌన్స్ చేసి ఈరోజుతో సంవత్సరం పూర్తయ్యినందున ఈ చిత్రం పేరు ఇపుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది. ఇక దీనిని పక్కన పెడితే ఈ చిత్రం షూటింగ్ పై లేటెస్ట్ అప్డేట్ ఒకటి వినిపిస్తుంది. నిన్ననే ఈ చిత్రం షూట్ నిమిత్తం ముంబై వెళ్లిన ప్రభాస్ షూట్ లో పాల్గొన్నాడట అంతే కాకుండా ప్రస్తుతం ప్రభాస్ మరియు కృతి సనన్ లపై సన్నివేశాలను తెరకెక్కిస్తున్నట్టుగా టాక్. అలాగే ఈ సన్నివేశాలను భారీ విజువల్స్ ఎఫెక్ట్స్ లో బ్లూ మాట్స్ లో చిత్రీకరిస్తున్నారు. ఇంకొన్ని రోజులు పాటు వీరిపై కీలక సన్నివేశాలు కొనసాగానున్నట్టు తెలుస్తుంది. మారి ఈ చిత్రాన్ని దర్శకుడు రామాయణం ఆధారంగా తెరకెక్కిస్తుండగా వచ్చే ఏడాది ఆగష్టు లో రిలీజ్ చెయ్యాలని సన్నాహాలు చేస్తున్నారు.

## వెంకీ -రానాలతో నిషా అగర్వాల్ కంబ్యాక్



టాలీవుడ్ లో స్టార్ హీరోలు వరుసగా వెబ్ సిరీస్ లకు కమిటవుతున్నారు. దగ్గుబాటి హీరోలు వెంకటేష్.. రానా దగ్గుబాటి నెట్ ఫ్లిక్స్ వెబ్ సిరీస్ లలో నటించనున్నారని ఇటీవల కథనాలొచ్చాయి. దీనిపై అధికారిక ధృవీకరణ లేదు కానీ మీడియాలో పుకార్లు షికార్ చేశాయి. మంచి కథ కుదిరితే నటించేందుకు తమకు అభ్యంతరాలేవీ లేవని ఆ ఇద్దరూ చాలాకాలంగా చెబుతూనే ఉన్నారు. ఎట్టకేలకు నచ్చే స్క్రిప్టు దొరికింది. తాజాగా ఈ వెబ్ సిరీస్ గురించి మరో ఆసక్తికర విషయం తెలిసింది. ఈ సిరీస్ లో ఓ కీలక పాత్ర కోసం కాజల్ అగర్వాల్ సోదరి నిషా అగర్వాల్ ను దర్శకనిర్మాతలు సంప్రదించారని తెలిసింది. నిషా తెలుగు తెరకు కొత్తేమీ కాదు. వరుణ్ సందేశ్ సరసన ఏమైందీ ఈ వేళ చిత్రంలో నారా రోహిత్ సరసన సోలో చిత్రంలో నటించింది. ఇవి రెండూ హిట్ చిత్రాలు. సుకుమారుడు- సరదాగా అమ్మాయితో తదితర సినిమాల్లో నటించింది. 2013 లో వివాహం చేసుకున్న తర్వాత సినిమాలకు దూరమైంది. ఎట్టకేలకు బాబాయ్ – అబ్బాయ్ లతో నిషా తిరిగి కంబ్యాక్ కానుంది. తన పాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలు అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది.

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, ఫూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్దిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం : కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతా కులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలలో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది

Page No. 2

ఆశయాలు

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

1. చట్టపరమైన రిజర్వేషన్స్ అమలుకు నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.
2. ప్రైవేట్ రంగంలో నడిచే అన్ని సంస్థలలో రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుట, వాటి వివరాలను సంస్థ నోటీస్ బోర్డులలో పెట్టి సమాచార హక్కు చట్టం (RTI ACT) పరిధిలో ఉంచుట.
3. నిరుద్యోగ నిర్మూలన కొరకు 7వ తరగతి నుండి పిజి చేసిన ప్రతి నిరుద్యోగులకు వారికి ఇష్టమైన ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అవకాశాలను కల్పించుట.
4. అన్ని ప్రభుత్వ పాఠశాలలను, రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చి, అందరికి ఉచిత నిర్బంధ విద్యను అందించుట.
5. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటిస్తూ, విపత్కర పరిస్థితుల్లో కౌలు రైతు /రైతుకు నష్టపరిహారం చెల్లించుట.
6. భూమి లేని రైతులందరికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చుట
7 భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రతిపౌరుడిని భాగస్వామిగా చేస్తూ దేశం వదిలి పారిపోని బహుజనులకు వారి వ్యాపార వ్యవసాయ రంగాలకు గాను రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలను) హామి లేని ఋణాన్ని కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే ఇచ్చి,
8. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చిరు ఉద్యోగి వరకు అందరూ విధిగా ప్రభుత్వా ఆసుపత్రిలోనే చికిత్స చేయించుకొనుట.
9. ప్రతి పూరిగుడిసెను విశాలమైన వీదులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పక్కా గృహాలను నిర్మించుట.
10. అన్ని సమస్యలకు మూలకారణం అయిన "మద్యపానాన్ని" పూర్తిగా నిషేదించుట.
11. మతం మారినా కులం మరాదు కాబట్టి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ఎస్సీలకు వర్తింపచేయుట.
12. కార్మికులకు, కర్షకులకు, వలస కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రూ. 50,00,000/- విధిగా జీవిత భీమాను కల్పించుట.
13. కుటీర పరిశ్రమలను పెట్టాలనే ఆసక్తివున్నవారికి మౌళిక వసతులు కల్పించి, వాటిని అద్దెకిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుట.
14. భూమిలేని ముస్లింలకు, క్రిస్టియన్‌లకు మరియు హిందువులకు ఆయా సంస్థల ఆధీనంలో గల భూములను పంచుట.
15. దేవాదాయ భూములను, భూమిలేని పేద రైతులకు కౌలుకు ఇచ్చుట.
16. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఒక ప్రత్యేక సంస్థగా రూపొందించుట.
17. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి నమోదైన ప్రతి ఒక ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రపోర్షనేట్‌గా ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను ఇచ్చి ప్రోత్సాహించుట.
18. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాలలో లంచం ఇచ్చే అవినీతి పరులను పాము కంటే విషపూరితమైన వ్యక్తిగా భావించుట.
19. ఎన్నికల్లో డబ్బులు వంచే వ్యక్తులను, ఆయా కుటుంబాలను ఎన్నికల్లో పోటి చేయకుండా, పోటీకి అనర్హులుగా ప్రకటించుట. రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయుట.

అసక్తి ఉన్నవారు సంప్రదించగలరు
Central Working Committee Members :

జె.బి. రాజు బహుజన IIS-vrs
డా॥ గూడూరు సీతామహాలక్ష్మీ
ఆరెపల్లి రాజేందర్
డా॥ పి. పరమ శివన్
Sn. ప్రొ॥ ఆర్. శ్యామ్ సుందర్
నేరేళ్ళ కోటేశ్వరరావు
Sn. ప్రొ॥ డా॥ ఎన్. వెంకటేశ్వర్లు
డా॥ పెద్దపల్లి అప్పారావు
నిశాంత్ బహుజన
ఆల్‌మెన్ రాజు
గుంజి నరసింహా రావు
ఉప్పు సత్యనారాయణ
యం. పద్మ శర్మ
దూలపల్లి వాణి
జి. గంగయ్య
దాసరి జాన్
నాగుల శ్రీనివాస్ యాదవ్
డి. దేవాదాస్
కొలా జనార్ధన్
నమ్మి అప్పారావు
అమిరిశెట్టి శ్రీధర్
అయినవిల్లి వివిఎస్ నారాయణ
పుట్టపల్లి కబీర్ మేరీ హెల్డెన్
డా॥ పెద్దపల్లి అప్పారావు
డి. గోవర్ధన్

నేషనల్ కన్వీనర్: Sn డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS-vrs
Former Deputy Commissioner of Income Tax
జై భీమ్... జై ఫూలే... జై భారత్
RSVP : 9640134556

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part -A), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989